నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
28 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# పోటీ చేయనని జగన్‌కు చెప్పా



ప్రకాశం జిల్లా వైకాపా పునాది రాళ్లు కదులుతున్నాయి.. మార్పు మంత్రంతో వచ్చిన వైకాపాకు సిట్టింగ్ ఎమ్మెల్యేలు షాక్ ఇస్తున్నారు. జిల్లా రాజకీయాలలో పశ్చిమానికే ప్రత్యేకంగా గత ఎన్నికల్లో వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందిన అన్నా రాంబాబు రాబోయే ఎన్నికల్లో తాను పోటీ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం వైకాపా కూకటివేళ్లను కదిలించి వేస్తుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే ఈ నిర్ణయం తీసుకున్నారంటే వైకాపా అధిష్టానం ఏ మేరకు విఫలమైందో అనేందుకు తార్కాణంగా నిలుస్తుంది.

సూర్యప్రతినిధి, ఒంగోలు

గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని ప్రకటించడంతో వైకాపాలో కుదుపు మొదలైంది. గత కొంతకాలంగా వైకాపా అధిష్టానం విధానాలతో ఆ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలతో పాటు ఇన్‌చార్జ్‌లు తీవ్ర వత్తిడిలో ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లపై సొంత పార్టీ వర్గీయులే కూటమిలు కట్టి విమర్శలు చేసినా వారిని కట్టడి చేయడంలో వైకాపా అధిష్టానం పూర్తిగా విఫలమైంది. దీనికి తోడు సర్వేల పేరిట స్థానిక నాయకులను తక్కువ చేసేలా నిర్ణయాలు ఉండటంతో ఒక్కొక్కరిగా పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్న తరుణంలో తొలి అడుగు గిద్దలూరు నుంచి పడిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజకీయాలకు స్వస్తి చెబుతున్నట్టు ఎమ్మెల్యే అన్నా రాంబాబు విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న రాజకీయాల్లో నేను ఇమడలేకపోతున్నానని, తన అనారోగ్య కారణాల రీత్యా నేను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని తెలిపారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం పోటీ నుంచి తప్పుకుంటున్నా... వైసిపి లోనే కొనసాగుతున్నా, తాను పార్టీ మారుతున్నానని వస్తున్న ఆరోపణలు మిగతా 3లో

- ఇక రాజకీయలకు దూరమంటూ అన్నా రాంబాబు వెల్లడి
- పార్టీ మారుతున్నట్లు అపవాదులు వేస్తున్నారని ఆవేదన
- మెగాస్టార్ చిరంజీవి ఆశీస్సులతో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచా..
- తనను, తన కుటుంబాన్ని కొందరు టార్గెట్ చేశారని ఆందోళన
- కులంపేరుతో దూషించినా.. పట్టించుకోని పార్టీ పెద్దలు
- 2024లో పోటీ చేయనని జగన్‌కు స్పష్టంగా చెప్పా
- మాగుంట కుటుంబం జిల్లాకేమీ చేయలేదు.. ఆదరించకండి
- మాగుంట ఓటమి కోసం జిల్లాలో పర్యటిస్తానని ప్రకటన



## 5న లక్ష మందితో కనిగిరిలో సభ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్‌కు సంబంధించి కనిగిరిలో జనవరి 5న లక్ష మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ తెలిపారు. ఈ సభకు అధినేత చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ముఖ్యనేతలు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

## కొండపి కూల్..
# ఎస్ఎన్‌పాడు గరంగరం



- ముగిసిన కొండపి, ఎస్ఎన్‌పాడు సమీక్ష
- విజయసాయిరెడ్డి ముందే ఆగ్రహావేశాలతో ఎమ్మెల్యే టిజెఆర్, మంత్రి నాగార్జున
- కష్టపడి ఏర్పాటు చేసుకున్న ఎస్ఎన్‌పాడును దూరం చేస్తారా అంటూ ఆగ్రహం
- నా ప్రమేయం లేకుండా ఎలా తిరుగుతారో చూస్తా: ఎమ్మెల్యే సుధాకర్
- నీ అనుమతి అవసరం లేదన్న మంత్రి నాగార్జున
- కొండపి సమావేశంలో మంత్రి సురేష్, అశోక్‌బాబాబు, మాదాసి వెంకయ్య, జూపూడి ప్రభాకర్
- ఎవరూ నష్టపోకుండా పలు నిర్ణయాలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

నా ప్రాంతానికి వచ్చి ఎలా గెలుస్తావో నేను చూస్తా.. నీ అనుమతి అవసరం లేదు.. ఎంతో కష్టపడి ఏర్పాటు చేసుకున్న నియోజకవర్గాన్ని కాజేస్తావా.. అంటూ సంతనూతలపాడు నియోజకవర్గానికి చెందిన కొత్త, పాత ఇన్‌చార్జ్‌ల ఆగ్రహావేశాలు ఒక వైపు... మేమంతా భాయిభాయి.. మంత్రికి మద్దతు తెలుపుతాం.. మా మధ్య ఏ విభేదాలు లేవు మేం చాలా కూల్ అంటు మరో వైపు కొండపి నియోజకవర్గ నాయకులు.. ఇలా



తాడేపల్లిలో రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి సమక్షంలో ఎస్ఎన్‌పాడు, కొండపి నియోజకవర్గాల సమీక్షా సమావేశం జరిగింది.

ప్రకాశం జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌ల మార్పు తరువాత తొలిసారిగా తాడేపల్లిలో కొండపి, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గాల సమీక్ష సమావేశం రిజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సంతనూతలపాడు సమీక్షా సమావేశంలో నాయకులు తీవ్ర ఆగ్రహానికి గురై ఉద్రికత్త పరిస్థితులు చోటు చేసుకున్నట్లు

మిగతా 3లో



12 లో...

జాతీయస్థాయిలో ఉత్తమ బిజినెస్ మెన్ అవార్డు అందుకున్న శిద్దా సుధీర్‌కుమార్

## మందా కృష్ణమాదిగను కలసిన ఉగ్ర

- దళిత పక్షపాతిగా ఉన్నందుకు సంతోషమని మందాకృష్ణ అభినందన
- ఎన్నికల్లో కలసి ప్రచారం చేస్తామని హామీ, అండగా నిలివాలని కోరిన ఉగ్ర

సూర్యప్రతినిధి, ఒంగోలు



ఢిల్లీలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణ మాదిగను కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే ఎన్నికల్లో సహకరించా లని ఈ సందర్భంగా ఉగ్రనరసింహారెడ్డి మందకృష్ణ మాదిగను కోరారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలోని దళితులకు ఆత్మబంధువుగా మీరు ఉన్నారని సమాచారం ఉంది. వారికి అలాగే అండగా ఉండాలనే వారి అండ కూడా మీకు ఎల్లవేళలా ఉంటుందని సూచించారు. ఎన్నికల సమయంలో కనిగిరి ప్రాంతానికి వచ్చి తన సామాజిక వర్గ ఓటర్లును కలసి ప్రచారం చేస్తామని మందా కృష్ణమాదిగ హామీ ఇచ్చారు.



# ఓటర్ల జాబితా సవరణ షెడ్యూలు పొడిగింపు



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా షెడ్యూల్ పొడిగిస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ప్రకటించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం ఆయన సమావేశం అయ్యారు. ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలను ఎన్నికల కమిషన్ పరిగణనలోకి తీసుకుని జనవరి 12వ తేదీ వరకు దరఖాస్తుల విచారణ గడువు పొడిగించిం దని కలెక్టర్ చెప్పారు. ఓటర్ల జాబితా ప్రచురణకు తుది విచారణ గడువు జనవరి 17 తేదీతో ముగుస్తుంద న్నారు. కొన్ని జిల్లాల్లో అధికంగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నందున జనవరి 5వ తేదీన ముద్రించాల్సిన ఓటర్ల తుది జాబితా గడువును ఎన్నికల కమిషన్ పొడిగించిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జనవరి 22 వ తేదీన ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితాను ముద్రించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 9వ తేదీ నాటికి బాపట్ల జిల్లాలో 1,82,707 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇప్పటివరకు 1,53,968 దరఖాస్తులు పరిష్కరించగా, 457 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, 28,282 దరఖాస్తులు తిరస్కరించినట్లు వివరించారు. కేవలం 0.25 శాతమే మన జిల్లాలో పెండింగ్ దరఖాస్తులు ఉన్నాయన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఫారం-7 దరఖాస్తులు చేసిన 46 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని కలెక్టర్ రంజిత్ బాషా స్పష్టం చేశారు. వారందరినీ అరెస్టు చేసి చార్జిషీట్ ఫైల్ చేశామన్నారు. పొరపాట్లు, తప్పులు లేకుండా పారదర్శకంగా ఓటర్ల విచారణ కొనసాగుతుంది అన్నారు.పర్చూరు నియోజకవర్గంలో మృతులైన వారిని ఓటర్ల జాబితాలో నుంచి తొలగించాలంటూ 22,870 దరఖాస్తులు నమోదయ్యాయన్నారు. అందులో 10,468 దరఖాస్తులు పరిష్కరించామని, 12,384 తిరస్కరించామని, మిగిలిన 18 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు.పోలీసులు, అధికారుల సమక్షంలో విచారణ జరుగుతోందన్నారు. ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు రాత్రి, పగలు పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలను అనుసరించి అన్ని విధాలుగా చర్యలు తీసుకుం టున్నామని ఆయన చెప్పారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ రావు ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధోనెపూడి రవి, బిజెపి నాయకులు కొత్త రామకృష్ణ, బి.ఎస్.పి. నాయ కులు కాగిత. కోటేశ్వరరావు, వైసిపి నాయకులు ఐ మాల్యాద్రి, టిడిపి నాయకులు షేక్ మహమ్మద్ గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు వజ్రోత్సవ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం బాపట్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జనవరి 12,13 తేదీలలో కర్నూలు ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు జరగబోవు 75 సంవత్సరాల వజ్రోత్సవ సంబరాల గోడ పత్రికను ఎస్ టి యు బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్, ఎస్ టి యు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి జి. అమర్ నాథ్ ఎస్ టి యు బాపట్ల జిల్లా కార్యాలయం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి ఉపాధ్యాయులు ఈ ఎస్ టి యు 75 పూర్తి చేసుకొని జరుపబడుతున్న వజ్రోత్సవాల కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయవలసిందిగా బాపట్ల ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాస్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమర్ నాథ్ జిల్లా ఉపాధ్యాయ సంఘం కన్వీనర్ వివి నాగరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు జీ ఉదయ శంకర్ మైనార్టీ కన్వీనర్ నూరుబాషా సుభాని,బాపట్ల మండల అధ్యక్షులు ఏవి నారాయణమూర్తి,జిల్లా కౌన్సిలర్ ఏవి నారాయణ, పీవీ పాలెం మండలం అధ్యక్షులు ఏం ప్రభాకర్ పాల్గొన్నారు.

## సద్ది కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: కందుల



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక సంత బజారులో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం ప్రాంగణంలో జరుగుతున్నటువంటి అన్నదాన కార్యక్రమం బుధవారంతో ముగిసింది. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ అధ్యక్షులు కందుల వెంకటేశ్వరరావు దంపతులు గణపతి హోమం నిర్వహించి అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం స్వాములకు సద్ది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41 రోజులు స్వాములకు సద్ది ఏర్పాటు చేసేందుకు సహకరించిన ప్రజలకు ,అయ్యప్ప స్వాములకు కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు నాగులు పున్నారావు, ఉపాధ్యక్షులు కంచి శ్రీనివాసరావు, కార్యదర్శి ఉయ్యూరు రవీంద్ర, పేరం ఉమామహేశ్వరరావు, కాటూరి శ్రీహరి, నాగుల శ్రీను, రాధా గురుస్వామి పాల్గొన్నారు.

## శివ ముక్కోటితో కళకళలాడిన శివాలయాలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక సంత బజారులో గల శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ బాల కోటేశ్వర స్వామి శివాలయంలో బుధవారం శివకోటి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రావూరి శేష్ కుమార్ శర్మ స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ కోటి పర్వదినాన పరమేశ్వరుని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్న వారికి పరమేశ్వరుడి అనుగ్రహం పొందుతారని ఆయన తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రజలకు భద్రత లేని ఎ. పి. భూ హక్కుల చట్టం రద్దు చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజలకు భద్రత లేని ఎ. పి. భూ హక్కుల చట్టం రద్దు చేయాలని కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు ప్రదర్శనగా వెళ్ళి ఆర్. డి. ఓ కు వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఎ. పి. భూ హక్కుల చట్టంను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ బాపట్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు నినదించారు. ఎ. పి. భూ హక్కుల చట్టం రద్దు చేయాలని బాపట్ల బార్ అసోసియేషన్ కార్యక్ర మాలలో భాగంగా బుధవారం బాపట్ల ఆర్డీవో కి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో తొలుత న్యాయవాదులు అందరూ జిల్లా కోర్టు కు చేరుకొని నల్లకో టులు ధరించి బాపట్ల పురవీధులలో ప్రజలకు ఎ. పి. భూ హక్కుల చట్టం తో నష్టపోయే విధానాన్ని తెలియజేస్తూ వినూ త్న ప్రదర్శన చేశారు. అదేవిధంగా స్థానిక బాపట్ల పాతబస్టాండ్ సెంటర్ లో న్యాయవాదులు అందరూ మానవహా రంగా ఏర్పాటై ఎ. పి. భూ హక్కుల చట్టం రద్దు చేయాలని పెద్ద ఎత్తున నిన దించారు. అనంతరం న్యాయవాదులు అందరూ శ్లోగన్స్ చెబుతూ బాపట్ల ఆర్. డి. ఓ కార్యాలయానికి వెళ్ళి ఆర్. డి. ఓకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల బార్ అసోసియేషన్ అధ్య క్షుడు భీమా లీలా కృష్ణ, కార్యదర్శి ఇమ్మడిశెట్టి బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు, సీని యర్ న్యాయవాదులు జడ్. భాషా, నల్లమోతు సుబ్బారావు, దుద్దు కూరి శ్రీరామమూర్తి, సి. హెచ్. నాగయ్య, ఫిలిప్, వై. నరేష్ బాబు, ఐ. సురేష్ బాబు, లేళ్ళను శ్రీనివా సరావు, బి. కమల కుమార్, వై. సతీష్ రాజా, స్టాలిన్ విమల్ కుమార్, డి. కిరణ్ కుమార్, కె. రవిబాబు, డి. హెచ్.బెంజ్, తోట రామాం జనేయులు, షేక్ మన్సూర్, సి. హెచ్. శరత్ చంద్ర, బండి రామ్మూర్తి, మహిళా న్యాయ వాదులు ఉషారాణి, నాగమో హిని, మాధురి, ఆకాంక్ష తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## బాల నాయుడు జ్ఞాపిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఏఐటియుసి జిల్లా కార్యాలయం నందు కామ్రేడ్ ముత్తిరెడ్డి బాల నాయుడు జ్ఞాపిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు సంఘం గౌరవ అధ్యక్షులు జెల్దీ భాగ్యశ్రీధర్.తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరకంటు సిపిఐ, ఏఐటీయూసీగా పోరాడి అనేక విజయాలను సాధించిన కామ్రేడ్ ముత్తిరెడ్డి బాల నాయుడు ది బాపట్ల కిరాణా సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకులు ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘాల నాయకుడిగా సిపిఐ పార్టీ పిలుపులను అనుసరిస్తూ అనేక సమస్యలను ప్రజల కోసం కార్మికుల కొరకు పోరాటాలలో ఉన్న నాయకుడు బాలనాయుడి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం క్యాలెండర్ వేస్తూ ఆయన గుర్తు చేసుకుంటూ ఆనవాయితీగా వస్తుంది అదే క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, కౌలు రైతు పట్ల అనుసరిస్తున్న విధానాలను నిత్యము ప్రజల కొరకు నివేసన స్థలాలు అధిక ధరలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న నాయకులను గుర్తుచేస్తూ 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. బాల నాయుడు మిగిల్చిన పోరాటాలకు కార్మికులందరూ ముందుండి నడిపించటమే బాలనాయుడికి ఘన నివాళులు అర్పించినట్లు అవుతుందని సంఘం గౌరవ అధ్యక్షులు జెల్డి భాగ్యశ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఠామేస్త్రి ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, పి శ్రీను, రామాంజనేయులు పమిడిపోయిన, మామిడి బత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ కవి సామ్రాట్ గాలిబ్ 226 వ జయంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గాలిబ్ ఉర్దూ కవి సామ్రాట్ యే గాక విశ్వ విఖ్యాత కవి అని సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన మహాకవి గాలిబ్ 226 వ జయంతి సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఉర్దూ సాహితివేత్త షేక్ ఖాసిం సాహెబ్ కొనియాడారు .గాలిబ్ రచించిన దీవానా ఏ గాలిబ్ అనే గ్రంథం ప్రపంచంలోని అనేక భాషలలో అనువదింపబడినదని తెలియజేశారు. గాలిబ్ ఫారసీ భాషలో 11000 లకు పైగా ఉర్దూ భాషలో 1700లకు పైగా కవితలు రచించి విశ్వసాహితీ జగత్తులో చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రశం సించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ గాలిబ్ రచనలు తెలుగులో గాలిబ్ గీతాలు అనే పేరుతో దాశరధి అనువదించారని డాక్టర్ సి నారాయణరెడ్డి గాలిబ్ గజళ్ళ ప్రేరణతో తెలుగులో కూడా గజల్ ప్రక్రియను ప్రవేశపెట్టార ని తెలియజేశారు. ప్రముఖ హిందీ పండితులు అబ్దుల్ ఖాదర్ జిలాని మాట్లాడుతూ ఉర్దూ భాషలో గజల్ ప్రక్రియను గాలిబ్ అత్యంత ప్రజాద రణకు నోచుకునే విధంగా మలచారని అన్నారు.వారి కవి తలే గాక వారి లేఖలు కూడా గొప్ప సాహిత్య సంపదగా కొనియాడపడు తున్నాయి అన్నారు.గాలిబ్ గజళ్ళలో ప్రేమ విరహ భావాలు బాహ్యానికి ప్రకటితమవుతున్నా అంతర్లీనంగా అద్భుతమైన తాత్వికత ఆధ్యాత్మికత దాగి ఉంటుందని వివరించారు. ఈ సభలో మర్రి మల్యాద్రి రావు ఎన్ కృష్ణ ఆదం షఫీ ఏం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి తదితరులు గాలిబ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## దక్షిణ గజాలో మారణ హోమాన్ని ఆపాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దక్షిణ గజాలో గత అక్టోబర్ 7వ తేదీ నుండి జరుగుతున్న మారణ హోమం కారణంగా కొన్ని వేల మందికి ప్రాణ నష్టం జరిగిందని, ప్రపంచ శాంతి కాముకులు అచ్చటి యుద్ధాన్ని ఆపేం దుకు చొరవ చూపాలని జనతాదళ్ రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయి బాబు కోరారు. బుధవారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ ఆప్రాంత ప్రజలు ఆకలికి, వైద్యానికి ఇబ్బందులు ఎదుర్కొని వేల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయన్నారు.మానవతావాదులు ఆ ప్రాంతాల వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆమోస్ ఆత్మ పరిశీలన చేసుకుని ప్రజలను కాపాడుకు నేందుకు రష్యా మరియు భారతదేశాలతో సంప్రదించి చర్చలకు పంపాలని సాయిబాబు అభిప్రాయపడ్డారు.

## నేడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:తిరుమల తిరుపతి దేవస్థానములు-తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్టు వారి సౌజన్యంతో శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో గురువారం 24 వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి ఆర్గనైజర్లు తోనుగుంట్ల చాముండేశ్వరి,కోట సంధ్యారాణి,భజన మండలి సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు శ్రీ అలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యా ణలో తూనుగుంట్ల రామకృష్ణ-ఇందిరా కుమారి,బూర్లే వెంకట సుబ్రహ్మణ్యం-ధనలక్ష్మి,మాలేపాటి వెంకట సాయినాథ్-వీర గాయత్రీ దేవి దంపతులు పాల్గొంటారని తెలిపారు.కళ్యాణమును ఆగమ వర్యులు(వైఖానస ఆగమ,వర, ప్రవర)దీవి నాగశేషుబాబు జరిపిస్తారని వారు తెలిపారు.ఈ కార్యక్రమాలకు వాసవి దేవస్థాన కమిటీ సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఉద్యోగాలు, భూములు ఇవ్వాలి

## ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ రూ.5 కోట్లు తెప్పించాలి

## జిల్లా కలెక్టర్‌కు దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ ఎస్టీ హత్యాచార కేసుల్లో బాధితులకు ఉద్యోగాలు ప్రభుత్వ భూములు ఇవ్వాలని జిల్లా దినేష్ కుమార్‌ను దళిత పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. బుధువారం స్థానిక కలెక్టరేట్‌లో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సమావేశానికి ముందు కలెక్టర్‌ను ఎస్సీ ఎస్టీ బాధితులతో కలిసి నీలం నాగేంద్రరావు కలిసారు. ఎస్సీ ఎస్టీ హత్య కేసుల్లో పోస్టుమార్టం ఆధారంగా రిలీఫ్ ఉద్యోగాలు భూములు ఇవ్వవలసి ఉండగా రెండేళ్లైన బాధితులకు రిలీఫ్ కూడా ఇవ్వటం లేదన్నారు. డిపెండెంట్స్ ఎవరనే అంశం పై 1995 రూల్స్ స్పష్టంగా వివరించినప్పటికి కొర్రిలమీద కొర్రిలు వేస్తూ ఆర్డీవో ఎంక్వయిరీ ఎంఆర్వో పేరుతో వైకుంఠపాళీ ఆట ఆడుతున్నారన్నారు.హత్య కేసుల్లో సంవత్సరం తరువాత చీమకుర్తికి చెందిన దేవరకొండ రత్తమ్మ అను ఎస్టీ హత్య కేసులో తమ పోరాట ఫలితంగా రిలీఫ్ ఇచ్చారేగాని ఇంతవరకు వారాసులకు అడిషనల్ రిలీఫ్‌గా ప్రభుత్వ ఉద్యగం గానీ మంత్లీ పెన్షన్ గానీ ఎందుకు ఇవ్వలేదని కలెక్టర్‌ను నీలం ప్రశ్నించారు. ఒంగోలు తాలూకా పోలీస్ పరిధిలోని పెర్నమిట్ట గ్రామంలో చింతగుంట్ల జీవన్ అనే దళిత యువకుడు అగ్రకుల రెడ్ల ముఠా చే హత్యకు గురైతే పోలీస్‌లు వైసిపి మంత్రుల కనుసన్నల్లో కేసు అన్ డిటెక్టెడ్ చేసిన భార్యకు రిలీఫ్ ఉద్యోగం ఫైల్ కలెక్టరేట్‌లో కదలడం లేదన్నారు. జనవరి 2021 వ సంవత్సరం డిసెంబర్ 28 వ తేదీన అంటే సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం ఒంగోలు నడి బొడ్డులో మాదిగ మహిళ కోడూరి శాంతి హత్య కు గురైతే కొడుకు మరియు కుటుంబ సభ్యులు ఉన్నపటికీ తమరు వేసిన కొర్రిలతో ఆర్డీవో ఎం ఆర్వోల రిపోర్ట్‌ల వలన నేటికీ రిలీఫ్ కానీ అడిషనల్ రిలీఫ్ కానీ ఎందుకు మంజూరు చెయ్యలేదని కలెక్టర్‌ను దళిత నేత నీలం నీలదీశారు. సంవత్సరం చివరలో మొక్కుబడిగా కలెక్టర్ నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లాకి చెందిన దళిత ప్రజాప్రతినిధులు కూడా ఎస్సీ ఎస్టీ సమావేశానికి హాజరు కాకపోవడం దళితుల సంక్షేమం పట్ల ప్రజాప్రతినిధులకు ఉన్నా ఆపేక్ష కు అలసత్వానికి నిదర్శనమని నీలం నాగేంద్ర రావు కలెక్టరేట్‌లో మీడియా వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమం మాల మహానాడు నాయుకులు దార అంజయ్య, కాకుమాను రవి, తానికొండ ఆనంద్, పాలేటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కొండపి కూల్.. ఎస్‌ఎన్‌పాడు గరంగరం



**మొదటి పేజీ తరువాయి** సమాచారం. విజయసాయిరెడ్డి, బాలినేని సమక్షంలో ఎస్‌ఎన్‌పాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు, మంత్రి మేరుగ నాగార్జున తీవ్రస్థాయిలో వాగ్వివాదం చేసుకోవడంతో పాటు ఒకరిపై ఒకరు ఆగ్రహాన్ని వ్యక్తం చేసుకున్నారు. ఎస్‌ఎన్‌పాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు అధిష్టానం వద్ద ఎంతో కష్టపడి నియోజకవర్గాన్ని మార్చుకున్నానని ఇప్పుడు తన ప్రమేయం లేకుండా చేయడం మంచి విధానం కాదని కుండ బద్దలు కొట్టారు. ఒకానొక దశలో నా అభిప్రాయం, ప్రమేయం లేకుండా ఎందుకు వస్తావని మంత్రి మేరుగ నాగార్జునపై ఆగ్రహించారు. దీంతో మంత్రి నాగార్జున సైతం ఎవరి అనుమతి అవసరం లేదు. పార్టీ ఆదేశిస్తే అదే చేశానని అక్కడే ఉంటానని చెప్పడం వారిద్దరి మధ్య వాగ్వివాదం తీవ్రస్థాయికి చేరింది. నా నియోజవకర్గంలో నన్ను నమ్ముకున్న క్యాడర్‌కు అన్యాయం జరిగితే నేను చూస్తూ ఊరుకోను.. ఎలా తిరుగుతావో చూస్తా అంటూ సుధాకర్‌బాబు మంత్రి నాగార్జునతో అన్నట్లు సమాచారం.

### కొండపి కూల్

సంతనూతలపాడు సమీక్ష ఆగ్రహావేశాలతో జరగ్గా కొండపి నియోజవర్గం సమీక్ష మాత్రం దీనికి భిన్నంగా చాలా కూల్‌గా గతంలో పనిచేసిన ఇన్‌ఛార్జిక సాదకబాధకాలు వారికి భవిష్యత్తులో అందించే సహకారంతో మొదలైయ్యింది. ఎవరు నష్టపోవాల్సిన అవసరం లేదని అమేరకు న్యాయం జరుగుతుందని కొండపి సమీక్షలో నిర్ణయించారు. ఈ సమీక్షలో విజయసాయిరెడ్డితోపాటు బాలినేని శ్రీనివాసులరెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్, వేమూరు ఇన్‌చార్జ్ వరికూటి అశోక్ బాబు, మాజీ కొండపి ఇన్‌చార్జ్ మాదాసి వెంకయ్య, జూపూడి ప్రభాకర్ రావు పాల్గొన్నారు. వారందరు కొండపిలో ఈ సారి వైకాపా గెలుపుపై చర్చించారు. అంతక ముందు కొండపిలో ఇన్‌చార్జ్‌ల మార్పుపై స్థానిక నాయకులలో ఉన్న అసంతృప్తిని చల్లబరిచేందుకు చేయాల్సిన పనుల గురించి చర్చించారు. అనంతరం విజయవాడలోని మంత్రి సురేష్ ఇంటివద్ద వరికూటి అశోక్‌బాబు కొండపి నియోజకవర్గంలోని మండల స్థాయి నాయకులను పరిచయం చేశారు.

# పోటీ చేయనని జగన్‌కు చెప్పా

**మొదటి పేజీ తరువాయి** అవాస్తవం అని పేర్కొన్నారు. కావాలని కొందరు నాపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెగాస్టార్ చిరంజీవి ఆశీస్సులతో మొదటిసారి నేను ఎమ్మెల్యే అయ్యానని గుర్తుచేశారు. తనను తన కుటుంబాన్ని కొందరు టార్గెట్ చేసి కించపరుస్తూ కులం పేరుతో కూడా ధూషించారు. డబ్బులు తీసుకొని రాజకీయాలు చేసే వ్యక్తిని నేను కాదని ఆవేదన వెళ్లగక్కారు. జిల్లా రాజకీయ పెద్దలు కూడా పట్టిపట్టనట్లు ఉన్నారు. 2024 తాను పోటీ చేయనని జగన్ వద్ద చెప్పా కానీ ఆయన ఒప్పుకోలేదు కానీ తప్పని పరిస్థితిలో దూరంగా ఉండనున్నట్టు తెలిపారు. జగన్‌తోనే తన రాజకీయ ప్రయాణం అని తెలిపారు. గత 34 ఏళ్లుగా మాగుంట కుటుంబం ఈ జిల్లాకు చేసిందేమిటని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో మాగుంట కుటుంబాన్ని జిల్లా ప్రజలు ఆదరించొద్దని చెప్పారు. మాగుంట ఓటమి కోసం జిల్లా అంతా పర్యటిస్తానని తెలియజేశారు.





# ఇరిగేషన్ నిధులు నీళ్లపాలు.. అంగన్‌వాడీలు వీధిపాలు

## మీడియాతో సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు ధ్వజం

## గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించిన బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోసాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను గాలికి వదిలేసి ఇరిగేషన్ నిధులను నీళ్లపాలుచేశారని...అదే విధంగా రెండు వారాలకుపైగా సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలను పట్టించుకోకుండా వాళ్లనువీధిపాలు చేశారని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు రాష్ట్రప్రభుత్వంపై ద్వజమెత్తారు. బుధవారం ఉదయం ఆయన పార్టీజిల్లా నేతలతో కలిసి ఇటీవల గేట్లు కొట్టుకుపోయిన గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించారు. దెబ్బతిన్నగేట్లను పరిశీలించారు. అనంతరం ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏడాది క్రితం గుండ్లకమ్మగేటు ఒకటి కొట్టుకుపోతే దాన్ని పూర్తిగా మరమ్మతులు చేయలేదని, ఇటీవల మరో గేటు కూడా కొట్టుకుపోయి రైతులకు తీవ్రనష్టం జరిగిందన్నారు. ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఇలా జరుగుతున్నాయన్నారు. ఇది ప్రభుత్వ అసమర్ధతేనన్నారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ కూడా దెబ్బతిన్నదన్నారు.కాపర్‌డ్యాం రంధ్రాలుపడిరదన్నారు. వేలకోట్లప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారన్నారు. గుండ్లకమ్మ గేట్లు తుప్పు తినిపోయాయని, తన్నితే ఊడిపోయేలా ఉన్నాయన్నారు. ప్రాజెక్టు కట్టాక కనీసం గీజు, తారుకూడా వాటికి పూయలేని దుస్థితిలో ఉన్నారన్నారు. తాత్కాలికంగా షట్టర్లు అడ్డం పెట్టినా నీరుపోతోందన్నారు. కనీసం ఇరిగేషన్ మంత్రిగానీ, అధికారులు గానీ సమీక్ష చేసిన దాఖలాలు కూడా లేవన్నారు. రాష్ట్రంలో రెండు వారాలకుపైగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే సిఎంకు తెలియదంటూ మంత్రులు వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. ఆయన నీరో చక్రవర్తిని తలపిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం తక్షణం అంగన్‌వాడీల సమ్మెను పరిష్కరించాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సయ్యద్‌హనీఫ్, రాష్ట్ర కమిటీసభ్యులు పూనాటి ఆంజనేయులు పాల్గన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు సందర్శనలో జిల్లా నేతలు జీవీకొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, జే. జయంతి బాబు, స్థానిక నేతలు ఉబ్బాఆదిలక్ష్మి సుబ్బారావు తదితరులు పాల్గన్నారు.

# అసత్య ప్రచారం నమ్మొద్దు

## మాగుంటను టార్గెట్ చేసిన సోషల్ మీడియా

## వైసిపీని కించపరిచేలా మాగుంట ఫోటోతో పోస్ట్‌లు హల్‌చల్

## అసత్య ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఎస్పీకి ఒంగోలు ఎంపి మాగుంట లేఖ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని సోషల్ మీడియా టార్గెట్ చేసింది. ఏకంగా ఆయన ఫోటో పెట్టి వైసిపీని కించపరిచేలా వ్యాఖ్యలతో సోషల్ మీడియాతో పోస్టులు వదిలారు. దీంతో ప్రస్తుతం ఆ ఫోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీనిపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి వెంటనే స్పందించారు. నాపై అసత్య ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని గురించి, కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ మలిక గర్గ్‌కి లేఖ వ్రాశారు.

లేఖ సారాంశాన్ని పరిశీలిస్తే....

డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, ఒంగోలు బుధవారం సోషల్ మీడియాలో (ఇంస్ట్రాగ్రామ్, ఫేస్ బుక్) 'నలభై ఏళ్ళుగా రాయకీయం చేశానని, కానీ ఈ నాలుగేళ్ళలో పడ్డ ఇబ్బందులు ఎప్పుడూ పడలేదని, వై.సి.పిలో వుంటే ఎప్పటికీ ఇబ్బందులు తప్పేలా లేవని, నియోజకవర్గంలో తిరిగే పరిస్థితి లేదని, ఏదైనా రోడ్డు మీద ఆగితే నిరసన వ్యక్తం అవుతుందని, రోడ్లు చాలా దారుణంగా వున్నాయని, ఏ ప్రాంతం కూడా అభివృద్ధికి నోచుకోలేదని, టి.డి.పీలోకి వెళ్ళాలని అనుచరుల నుంచి ఒత్తిడి మొదలవుతుందని, కొత్త సంవత్సరంలో అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటానని తీసుకుంటానని' అంటూ నా మీద అసత్య ప్రచారం చేస్తున్నారు. నా ఫోటోను కూడా వాడారు. దానితో నాకు ఎలాంటి సంబంధం లేదు. మీరు ఈ అసత్య ప్రచారం చేసిన వారిని సత్వరమే కనిపెట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

# డీఈఓపై ఎస్సీ,ఎస్టీ యాక్ట్ కింద ఫిర్యాదు చేయండి

## నిరుద్యోగ యువతకు కొమ్ము సుజన్ మాదిగ పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎయిడెడ్ టీచర్ పోస్టుల భర్తీలో రిజర్వేషన్లు అమలు చేయకుండా, ఎస్సీ ఎస్టీలకు నష్టం కలిగించిన డీఈఓ వివిఎస్ సుబ్బారావుపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద ఫిర్యాదు చేయాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ యువతకు పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లకు నష్టం చేసిన డీఈవో సుబ్బారావు వైఖరికి నిరసనగా బుధవారం ఒంగోలు అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు ఆందోళన చేశాయి. ఈ సందర్భంగా కొమ్ము సుజన్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలు రావడం డీఈఓ ఉమ్మడిశెట్టి సుబ్బారావుకు ఇష్టం లేదన్నారు. సుబ్బారావు డీఈఓగా వచ్చాక భర్తీ అయిన ఎయిడెడ్ టీచర్ పోస్టుల్లో, ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్ష చూపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకుడు చప్పిడి వెంగళరావు, డప్పు చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంద్రాజుపల్లి ఆంజనేయులు, దళిత కళామండలి రాష్ట్ర అధ్యక్షులు చిట్టిమాల సంపత్, సాంత్వన ఎన్జీవో అధ్యక్షులు జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.


**NAME CHANGE**

I, NAGULU KOTESWARAMMA, W/o. NAGULU VENKATESWARA RAO Residing 1-47, Thotapalli village, Nagaram Mandal, Bapatla Dist, AP. Changing my name from NAGULU KOTESWARAMMA, W/o. NAGULU VENKATESWARA RAO to NAGULA KOTESWARAMMA, W/o. NAGULA VENKATESWARA RAO. Henceforth I am being called as NAGULA KOTESWARAMMA, W/o. NAGULA VENKATESWARA RAO for all purposes.

## పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎంపిక



రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎంపిక చేసినట్లు కార్యదర్శి కొండ మూరి శామ్యూల్ తెలిపారు. గ్లోరియస్ మినిస్ట్రీస్ దైవసే వకులు పాస్టర్ వినయ్ మాథ్యూస్ ద్వారా సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సమాజం అందరూ ఐకమత్యంతో ఉండాలని సూచించారు. కమిటీ అధ్యక్షుడుగా పాస్టర్ కొండేటి వెంకీటేశ్వరరావు ఉపాధ్యక్షులు గా చినిగే సురేష్ బాబు జాయింట్ సెక్రెటరీ పేకలా షారోన్ రాజు, ట్రెజర ర్ వక్కపట్ల దినేష్ ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కొంగల ఇమ్మానుయేల్ , మేడా జాన్ బాబు, గుజ్జర్ల మూడి సంపత్ కుమార్ ప్రతాప్, ఆలా మోషే, లీగల్ అడ్వైసర్ దారా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుంచి వైసీపీలో చేరిన గౌడ సంఘ నాయకులు



రేపల్లె మేజర్ న్యూస్: నిజాంపట్నం మండలం బొర్రావారి పాలెం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న కేసనవారి పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కేసన నాగేశ్వరరావు (టైగర్ ) నేతృత్వంలో కర్రి శివయ్య, కర్రి శ్రీనివాసరావు, కేసన శ్రీనివాసరావు, గుర్రం నాగార్జున, కేసన పూర్ణ చంద్రరావు, దాసరి చాణిక్యతో పాటు మరికొందరు గౌడ సంఘీయులు బుధవారం వైయస్సార్ పార్టీలో చేరారు వీరికి రేపల్లె నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ ఈవూరి గణేష్ పార్టీ కండువాలు కప్పి వైయస్సార్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న 2024 అసెంబ్లీ ఎన్నకల్లో గెలవబోయేది వైస్సార్సీపీ అనే నమ్మకంతో తెలుగుదేశం పార్టీ వీడి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరామని వారు తెలిపారు. గణేష్ గెలిపే ధ్యేయంగా ఊరూరూ తిరిగి ఎన్నికల ప్రచారంలో భాగస్వాములుగా ఉంటామని ఆత్మీయ భరోసానిచ్చారు.

## అనంతవరం శాఖ గ్రంథాలయంలో అందుబాటులో గ్రూప్ 2 పుస్తకాలు



కొల్లూరు,మేజర్‌న్యూస్ గుంటూరు జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కందుల ఝాన్సీ లక్ష్మి ల చేతుల మీదగా గుంటూరు గ్రంధాల సంస్థ నందు రీడర్స్ఆన్ డిమాండ్ పుస్తకాలను కొల్లూరు మండలంలోని అనంతవరం శాఖ గ్రంథాలయానికి అందజేసినట్లు ఆ శాఖ గ్రంధాల అధికారి జి. కనకదుర్గ తెలియజేశారు. ఈ సందర్భంగా కనకదుర్గ మాట్లాడుతూ గ్రూప్ టు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు మా గ్రంధాలయంలో ఉన్నాయని రీడర్స్ వాటిని సద్వినియోపరుచుకోవాలి ఆమె కోరారు.

## వైభవంగా స్వామివారి గ్రామోత్సవం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం నందు ఆరుద్ర నక్షత్రం సందర్భంగా కాళహ స్తీశ్వర స్వామి వారికి బుధ వారం అన్నాభిషేకము జరిగింది.స్వామివారు ఉత్తర దర్శనం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# గణేష్ విజయానికి అందరూ కృషి చేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ అధిష్టానం నియోజకవర్గ సమన్వ యకర్తగా నియమించిన డాక్టర్ ఈవూరి గణేష్ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు మోపి దేవి వెంకటరమణారావు సూచిం చారు. బుధవారం పట్టణంలోని ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో గణేష్ ను ప్రతి నాయకునికి పరిచయం చేశా రు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై నాట్ 175 సీట్లు సాధించాలని దృక్పథంతో కుల సమీకరణలో భాగంగా గణేష్ కు సమన్వయకర్తగా పదవి అప్పగించారని మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయబోతు న్నారు కనుక ప్రతి ఒక్కరు గణేష్ కు అండగా ఉండి గణేష్ విజయానికి కృషిచేసి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రతి ఒక్కరు శ్రమించా ల్సిన సమయం ఆసన్నమైన దని ఆయన తెలిపారు వ్యక్తిగత దూషణలను పక్కనపెట్టి పార్టీ అభ్యర్థిని కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. వైసిపి ప్రభుత్వం మరల అధికారంలోకి రావడానికి సంక్షేమ పథకాలే పునాదిరా ళ్లుగా మెయిల్ చేకూరుస్తాయని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానీదే అని గతంలో గతంలో పథకాలు అరకొరగా పచ్చ పార్టీ వారికే దక్కేవని నేడు రాష్ట్రం లో అలాంటిదేమీ లేదని ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తున్న సంగతి జగమె రిగిన సత్యం అన్నారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ దేవినేని మల్లిఖార్జున రావు మాట్లాడుతూ అందరం కలిసి పార్టీ సూచించిన అభ్యర్థి విజయానికి కృషి చేసి మరల ముఖ్య మంత్రిగా జగనన్నను ఎంపిక చేసుకోవ డం ద్వారా రాష్ట్ర సంక్షేమ రాష్ట్రంగా మారుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. నూతన సమన్వయకర్త డాక్టర్ గణేష్ మాట్లాడుతూ రేపల్లె నియోజ కవర్గం లో వైసిపి జెండాను ఎగరవే స్తామని ప్రతి గ్రామంలో మోపిదేవి దేవినేని సహకారంతో ప్రతి గృహాన్ని సందర్శించి వారు కష్టసుఖాల లో పాలుపంచుకుంటామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు జగనన్నను సీఎం చేయడానికి రేపల్లెలో వైఎస్ఆర్ పార్టీ జెండా ఎగరవేరడానికి కృషి చేద్దామని గణేష్ కోరారు. ఈ కార్యక్రమ ంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ ముక్కోటి వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: శివముక్కోటి పర్వదినాన్ని పురస్క రించుకుని మండలంలోని శైవదేవాలయాలు బుధవారం భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము గం5 ల నుండి దేవాలయ ప్రధాన అర్చకులు నేతృత్వంలో ముం దుగా గణపతి పూజ, స్వామివారలకు అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివార్లను ఉత్తర దిశగా ప్రతిష్టించి,భక్తులకు దర్శనం కల్పించారు.స్థానిక శ్రీ భ్రమ రాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో దేవాలయ ట్రస్టీలు కొడాలి రామశాస్త్రి,కొడాలి శంకరరావు, కొడాలి పాన కాలరావు,కొడాలి లక్ష్మీ కాంతారావుల దంపతులు తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజలను దండిబొట్ల మురళి,దండిబోట్ల రాజేంద్రప్రసాదు లచే నిర్వహిం చబడ్డా యి.అదేవిధంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థా నంలో,అద్దేపల్లి మద్దుల వారి దేవస్థానంలో, వెల్లటూ రు,పెదపులివర్రు,పెదలంక,ఐలవరం తదితర గ్రామాలలోని శివాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు.దేవాలయంలో ఆత్మూరు వాలేశ్వరరావు,ఆత్మూరు మురళి,బూర్లే అరుణకు మారి, కౌతరపు పిచ్చయ్య శాస్త్రి,వంగర చలమయ్య సిద్ధాంతి, వంగర నాగేశ్వరరావు,పోలన శంకరరావు,తిరువీధుల వెంకటే శ్వరరావు(యూత్)లు పాల్గొనగాఈ కార్యక్రమాలను వాసవి మాత దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయి బాబా, అద్దేపల్లి దేవాలయంలో మద్దుల రాంప్రకాష్ తదితర దేవాలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# వ్యక్తి గత దూషణలు చేస్తే సహించేది లేదు



రేపల్లె, మేజర్‌న్యూస్: రాజకీయాలలో వ్యక్తి గత దూషణలు చేస్తే సహించేది లేదని నేను కూడా మీ యొక్క వ్యక్తిగత జీవితంపై దూష ణలు చేయడం ప్రారంభించాల్సి వస్తుందని వైసీపీ నాయకులు, న్యాయవాది, జై గౌడ్ బహుజన సంఘం జాతీయ అధ్యక్షులు బొర్రా శ్రీనివాసరావు హెచ్చరించారు. టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ సోషల్ మీడియా సిబ్బంది సోషల్ మీడియా వేదికగా తనపై వ్యక్తిగత దూషణలకు పాల్పడటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ. నాలుగు రోజుల క్రితం ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ వైసీపీని రాష్ట్రం నుండి తరిమేస్తాం అని మాట్లాడటాన్ని ఖండించటంతో, టీడీపీ సోషల్ మీడియా తనను టార్గెట్ చేసి వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని ఆరోపించారు. అందరి జీవిత చరిత్రలు తనకు తెలుసని ఇంతటితో సోషల్ మీడియా దుష్ప్రచారం ఆపకపోతే వారి కుటుంబ సభ్యుల పూర్తి సమాచా రంతో సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టడంలో ఎక్కడ వెనకడు గు వేయమని బొర్రా తెలిపారు. ఇంత జరుగుతున్నా వైసీపీ సోషల్ మీడియా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిం చారు. వైసీపీ స్థానిక నాయకులు అధికారంకోసం, ఆధిప త్యం కోసం మాత్రమే పనిచేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైసీపీ సోషల్ మీడియా వ్యక్తుల కోసం పనిచే స్తుందా, వ్యవస్థ కోసం పనిచేస్తుదా అని ప్రశ్నించారు. పార్టీలో ఉన్నంత వరకు తమ నాయకుడిని విమర్శిస్తే సహించేది లేదన్నారు. స్థాయిని మరచి వ్యక్తి గత దూషణలకు దిగితే అదే స్థాయిలో స్పందన ఉంటుందని హెచ్చరించారు.

## సీఎం మోసకారి, కోన మాటకారి, బొత్స చమత్కారి: అంగన్వాడి కార్యకర్తలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు కోన రఘుపతి ఇంటిని అంగన్వాడీ కార్యకర్తలు ముట్టడించారు. ఎమ్మెల్యే ఇంటి ముందు బైఠాయించి నినాదాలు చేశారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి ఇంటి ముట్టడికి యత్నించిన అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు,అంగన్వాడీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసు కుంది. ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో బాపట్ల లో అంగన్వాడీలు పోరాటాన్ని ఉధృతం చేశారు. ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి కార్యక్రమంతో ఆందోళనలను హోరెత్తించారు.ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు ఇతర అంగన్వాడీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించే వరకూ సమ్మెను విరమించ బోమని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయ కులు స్పష్టం చేశారు.బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కోన రఘుపతి ఇంటి ఎదుట బుధవారం నిరసన ప్రదర్శన చేప ట్టారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు తీర్చవలసిందిగా సీఎం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. బాలింతలు, గర్భిణీలు, పసిపిల్లలు పౌష్టికా హారం అందక ఇబ్బందులు పడుతున్నారని వారిని దృష్టిలో ఉంచుకొని అంగన్వాడీలు సమ్మె విరమించాలని కోరారు.ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చల పేరుతో అంగన్వాడీల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోం దని మండిపడ్డారు. ఆర్థికేతర సమస్యలను పరిష్కరించామని సమ్మె విరమంచాలని మంత్రులు చెప్పడం సరికాదన్నారు. ఆర్థిక పరమైన విషయాలను పరిష్కరిస్తేనే తాము సమ్మె విరమిస్తామని అప్పటి వరకూ సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసనల్లో సీఐయూటీ నగర కార్యదర్శి శరత్ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## నారుమడులపై అవగాహన



దర్శి, మేజర్‌న్యూస్: రైతులకు నారుమ డులు పెంపకం, సస్య రక్షణపై ఎస్‌టీ రైతులకు అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి ఉద్యాన వాన శాఖ ఆధ్వర్యంలో శాస్త్ర వేత్త డాక్టర్ యం.శివ అవగాహన కల్పించారు. నారుమడులకు అనువైనా నెలలు, కావలసిన వనరులు, మెళకువలు తెలియచేశారు. తెగులు, పురుగులు, యాజమాన్యం పద్ధతులపై అవగాహన కల్పించారు. అంటు కట్టడంపై రైతులకు శిక్షణ ఇచ్చారు.

## పంట నమోదును పరిశీలించిన ఎఓ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో ఈ-పంట నమోదును మండల వ్యవసాయ అధికారి ఫరుక్ బుధవారం పరిశీలించారు. ఆ గ్రామంలో వరి 80 ఎకరాలు, మొక్కజొన్న 115, మినుము 180, శనగ 195, పొగాకు 175ఎకరాలలో రైతులు సాగు చేసారని తెలిపారు. ఇప్పటికి 1701 ఎకరాలలో పంట నమోదు జరిగింది అని ఎ.ఓ తెలిపారు. రబి పంటలు సాగు చేసిన రైతులు తమ పరిధిలోని సచివాలయంలో పంట నమోదు చేసుకోవాలని కోరారు. పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకొని వెళ్లి పంట నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు గిరిబాబు, రైతులు పాల్గొన్నారు.

## కోడి కత్తి శీనును విడుదల చెయ్యాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జగన్‌ను కోడి కత్తితో పొడిచి ఐదేళ్లకు పైగా జైల్లో ఉన్న జనపల్లి శ్రీనివాస్ రావును విడుదల చెయ్యాలని అలాగే ముఖ్యమంత్రి జగన్ కోర్టుకు వచ్చి సాక్షం చెప్పాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. బుధవారం తాళ్లూరులో తహసీల్దార్ వద్ద ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ సందర్భంగా నీలం నాగేంద్ర విలేకర్లతో మాట్లాడారు. 2018వ సంవత్సరం అక్టోబర్ నెల 25వ తేదీన విశాఖపట్నం ఎయిర్పోర్ట్‌లో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్‌పై శ్రీనివాస్ అనే ఎస్సీ యువకుడు కోడి కత్తితో దాడి చేశాడని కేసు నమోదయిందన్నారు. దళితుడైన కోడి కత్తి శీను కోసం కోర్టు కొచ్చి సాక్షం చెప్పాలన్నారు. ఈ నెల 30న విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరిగే కోడి కత్తి శీను విడుదల కావాలి అనే సదస్సుకు హాజరు కావాలని దళిత నేత నీలం నాగేంద్ర రావు విజ్ఞప్తి చేశారు.

## రెండు లక్షల విలువైన కోళ్లు దొంగతనం



దర్శి, మేజర్‌న్యూస్: రెండు లక్షలు రూపాయలు విలువ చేసే 19 తూర్పు జాతి కోళ్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి జరిగింది. బాధితుడు చల్లా నాగేశ్వరరావు కథనం ప్రకారం దర్శి మండలం దర్శి నగర పంచాయతీ శివరాజు నగర్ గ్రామంకు చెందిన చల్ల నాగేశ్వరరావు దంపతులు సాయి నగర్‌లోనీ పొలంలో ఉన్న గృహంలో కాపురం ఉంటున్నారు. వీరికి ఎలాంటి జీవనాధారం లేక కోళ్ల వ్యాపారం చేస్తున్నారు. నాగేశ్వరరావు దంపతులు వేరే ఊరికి పోవడం జరిగింది. ఇది గమనించిన గుర్తు తెలియని దుండగులు కోళ్లను ఎత్తు కెళ్ళిపోయారు. 10 తూర్పు జాతి పుంజులు, 9 తూర్పు జాతి కోడిపెట్టలను, ఇంటిలో ఉన్న సామాగ్రిలను అపహరించుకుపోయారు. వీటి విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందని బాధితుడు నాగేశ్వరావు తెలిపారు.

## బస్సులో పోగొట్టుకున్న పట్టాదార్ పాసు పుస్తకాలు రైతుకు అప్పగింత



కనిగిరి, మేజర్‌న్యూస్: బస్సులో పోగొట్టుకున్న పట్టాదార్ పాసు పుస్తకాలను రైతుకు అప్పగించిన సంఘటన బుధవారం జరిగింది. మంగళవారం కనిగిరి నుండి కంభం తిరిగే కనిగిరి డిపోకి చెందిన బస్సులో కాకర్ల గ్రామానికి చెందిన రైతు పి.లక్ష్మయ్య పోగొట్టుకున్నాడు. సాయంత్రం గ్యారేజ్‌లోకి వెళ్లే సమయంలో మెయిన్ గేటు వద్ద డ్యూటీలో ఉన్న ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ ఎస్ కొండయ్య రోజు వారి తనిఖీలో బాగాంగా బస్సును తనిఖీ చేయగా పొలం పాస్ పుస్తకాలు, స్థలం కాగితాలు మరచిపోవడం గమనించాడు. వాటిని భద్రపరచి కంభం బస్టాండ్ నందు డ్యూటీలో ఉన్న కంట్రోలర్ కు ఫోన్ ద్వారా రైతు వివరములు తెలియజేగా బుధవారం లక్ష్మయ్య కనిగిరి బస్ డిపోకి వచ్చి ఆర్‌టిసి హెడ్ కానిస్టేబుల్‌లు కలసి పాస్ పుస్తకాలు, స్థలం కాగితములు తీసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య హెడ్ కానిస్టేబుల్ ఎస్.కొండయ్యకు, ఆర్‌టిసి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటి' కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని "మిట్టమీదిపల్లె " గ్రామంలో పర్యటించిన ముత్తుముల అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి తెలుగుదేశం జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను మహిళలకు, ప్రజలకు వివరించారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే ఆడబిడ్డ నిధి ద్వారా మహిళలకు యేటా రూ.18 వేలు అందించటం జరుగుతుందని, తల్లికి వందనం ద్వారా 15 వేలు, అన్నదాత ద్వారా 20 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యేటా ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగ యువతకు నెలకు 3వేలు అందించటం జరుగుతుందని వివరించారు. వైసీపీ పాలనలో గ్రామాల్లో ఎటువంటి జరగకపోగా పంచా యతీ నిధులను కూడా స్వాహా చేసిన ఘనత జగన్ రెడ్డిదే అన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో గిద్దలూరు పట్టణంలో ఎంతో అభివృద్ధి చేశానని సిమెంట్ రోడ్లు, త్రాగునీటి సమస్యలను పరిష్కరిం చానని, పెన్షన్లు, పక్కా గృహాలు మంజూరు చేశానని, ప్రజలకు ఏ సమస్య వచ్చిన ఎల్లవేళలా స్థానికంగా అందుబాటులో ఉంటానని, రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీర్వాదించి గెలిపిస్తే గిద్దలూరు నియోజ కవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి టీడీపీ జనసేనల ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలంతా తమ ఓటు ద్వారా వైసీపీ అరాచక పాలనకు ముగింపు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోయిళ్ళపల్లి కిషోర్, పోలెబొయిన వెంకటేశ్వర్లు, చెంచులు, రాబర్ట్, కాకర్ల, మద్దిలేటి, దురవేసుల రమణయ్య, దురవేసుల వెంకటస్వామి, ఈశ్వరయ్య, 2వ వార్డ్ కౌన్సిలర్ చంద్ర శేఖర్ యాదవ్, 7వ వార్డు కౌన్సిలర్, బిల్లా రమేష్, 3 వార్డ్ కౌన్సిలర్, పాలుగుళ్ల చిన్న శ్రీనివాస రెడ్డి, దుత్త బాలీశ్వరయ్య, ముండ్లపాడు మాజీ సర్పంచ్ కడియం శేషగిరి, కొమ్ముునూరు సర్పంచ్ కర్నాటి రామసు బ్బారెడ్డి, గిద్దలూరు మండల టీడీపీ అధ్యక్షుడు మార్తాల వెంకట సుబ్బారెడ్డి, మండ్ల శ్రీనివాసులు, గిద్దలూరు మద్దిలేటి చక్రి యాదవ్, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గోపారపు గోపాల్ రెడ్డి, పార్లమెంట్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి పెద్ద బాషా, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ మస్తాన్, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం డేనియల్, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా, పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి సుండి రమణ, ఇజ్రాయిల్, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి గువ్వల రంగనాయకులు, పసుపుల ప్రసాద్, ఎస్టీ సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇస్లావత్ అశోక్ నాయక్, మండ్ల రంగనాయకులు జియం వలి, చిలకల రమణ, ఓబురాయి సురేష్, చిన్నా గోళ్ళ విష్ణు వర్ధన్ యాదవ్, శేఖర్ యాదవ్, సతీష్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడేది టీడీపియే: ఎమ్మెల్యే బుర్రా



కనిగిరి, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితాలో అక్రమాలు చేయాలని చూసేది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. దొంగే- దొంగా దొంగా అన్నట్లు దొంగ ఓట్లు, డబుల్ ఓట్లు పెట్టుకొని ఉన్నది మీరు, అధికారుల వద్దకు వచ్చి ఏది నిజమో తేల్చుకుందాం రండి అని శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ సవాలు చేశారు.బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మేము మొదటి రోజు నుంచి ఏ పార్టీ వారు అయినా వర్గం వారు అయినా మా పార్టీ అయినా కూడా రెండు ఓట్లు ఉంటే తీసివేయాలని బహిరంగంగా ఎన్నికల అధికారులకు చెప్పామని ఒకటి రెండు మూడు సార్లు ఈ ఆర్ ఓ కూడా చెప్పామని అన్నారు. నిత్యం అధికారులను బెదిరించేది తెలుగుదేశం నాయకులని కనిగిరి ప్రాంతానికి చెందిన వారి చేత ఇల్లు ఇల్లు తిరిగి ఓటర్లను బెదిరించేది ఎవరో? అందరికి తెలుసునని అన్నారు. ఓడిపోతామని భయంతో రెండు ఓట్లు ఉన్నా పరవాలేదు అనే స్థాయికి వచ్చి కనిగిరి నియోజక వర్గంలో పామూరు పీసి పల్లి మండలాలలోనూ ఇతర మండలాల్లోనూ బూత్ స్థాయిలో అధికారులను బెదిరిస్తున్నది ఎవరో అందరికి తెలుసునన్నారు.పిసిపల్లి మండలం గుదేవారి పాలెం లోను గుంటూరులోను ఓట్లు ఉండే విధంగా కుట్రలు పన్ని అధికారులను బెదిరిస్తున్నది మీరు కాదా అని ప్రశ్నించారు.ధైర్యం ఉంటే ఎక్కడైనా సరే రెండు ఓట్లను తొలగించడానికి అధికారులకు సలహాలు ఇవ్వాలి మేము కూడా సహకరిస్తాం అని తెలిపారు.కానీ ఓట్లు పోతాయి ఓడిపోతామని భయపడి ఆ ఓట్లు గుదేవారిపాలెం లోను గుంటూరులోనూ ఉండేటట్లుగా ప్రెస్ మీట్ లు పెట్టి అధికారులకు ఫోన్లు చేసి బెదిరిస్తున్నది మీరు కాదా? ధైర్యం ఉంటే రెండు ఓట్లను తొలగించడానికి అధికారులకు సలహాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఏఎంసి చైర్మన్ సాల్మన్ రాజు, రంగనాయకుల రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, మాణిక్యరావు, రామనబోయిన శ్రీనివాసులు, డాక్టర్ పి.మురళి, కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాసులు, ఖాజా, పీసీ పల్లి కన్వీనర్ బొర్రారెడ్డి ఎంపీటీసీ సతీష్, భవనం కృష్ణారెడ్డి, శ్రీరామ్ సతీష్, డి.రాజీవ్, పి.దీప, దేవరాజ్, డాక్టర్ రసూల్, నక్కా రామకృష్ణ, కిషోర్, మన్సూర్, సయ్యద్ రసూల్, దాసరి మురళి, జానీ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇల్లును ముట్టడించిన అంగన్‌వాడీలు



దర్శి, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీలకు ముఖ్య మంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా 16 రోజులుగా సమ్మె చేస్తూ రోడ్డుపై పడిన అంగన్ వాడీల వేతనాలు పెంచక పోతే ప్రజా ప్రతినిధులను అడ్డుకుంటామని అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్య క్షరాలు పి.కల్పన అన్నారు. దర్శి కురిచేడు రోడ్డు లో ఉన్న శాసన సభ్యులు మద్దిశెట్టి వేణుగోపాల్ ఇంటిని వందలాది మంది ఆందోళనకారులు మధ్యహ్నం వరకు ముట్టడి చేశారు. ఎస్ఐ రామకృష్ణ, పోలీసులు పెద్ద ఎత్తున ఇంటివద్ద అడ్డుకోనే ప్రయత్నం చేయగా ఇంటి ముందు రోడ్డుపై బైటాయింపు జరిపి ఎమెల్యే బుధవారం ఉదయం వరకు ఉండి ఇప్పుడు లేకపోవడం ఏమిటని, అంగన్‌వాడీ సమస్యలను పట్టించు కోరా, ఇందుకోసమేనా మేం ఓట్లు వేసి గెలిపిం చింది అని అంగన్ వాడీలు పెద్దగా అక్కడ ఉన్న ఎస్.ఐ, పి.ఎలతో వాధనకు దిగారు. ఎమె ల్యే వచ్చి మా బాధలు వినాలని, ముఖ్య మంత్రి వద్దకు మా సమస్యలను తీసుకు వెళ్ళాలని, సమ్మెని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకో వాలని పెద్ద ఎత్తున నినాధాలు చేయగా, ఆందోళ న కారుల వద్దకు ఎమెల్యే పిఎలు వచ్చి ముఖ్య మంత్రి రాజదానికి రావాలని కబురు రావటంతో అమరావతి సియం ఫేసీకి అర్జంట్‌గా వెళ్ళారని వారితో మీరు ఇక్కడకి వచ్చినట్లుగా, ధర్నా చేస్తు న్నట్లు, మీ సమస్యల గురించి తెలియచే స్తామని, మీకు శాసన సభ్యులు మద్దత్తు ఉంటు ందని, వేతనాలు పెంచేవిధంగా ముఖ్య మంత్రితో మాట్లా డతామని చెప్పమన్నారని పి.ఏ అంగన్ వాడీ ఆందోళన కారులతో మాట్లాడి వివరిం చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు దరిశి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు, సందు వెంకటేశ్వరరావు, కె.వి పిచ్చయ్య, అంగన్ వాడీ నాయకురాలు బి.అచ్చమాంబ, తిరపతమ్మ, మల్లేశ్వరి, సుజాత, బాలమ్మ, నాగమణి, నాగమ ల్లేశ్వరి, వెంకట రమణ, విశ్వవాణి, దయామణి, అనుత, శ్యామల పాల్గొన్నారు.

# దొంగే దొంగ అన్న చందంగా వైసీపీ నాయకులు తీరు



కనిగిరి, మేజర్‌న్యూస్: దొంగే దొంగ అన్న చందంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న తీరును బట్టి అర్థం అవుతుందని టీడీపీ శ్రేణులు ఆరోపించారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో టీడీపీ టౌన్ అధ్యక్షుడు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. 2014 ఎన్నికల్లో ఓడిన తరువాత నుంచి 20 వేల మంది వలస ఓట్లు గుర్తించి వారికి ఓట్లు చేర్చి 2019 ఎన్నికల్లో ఓట్ల కోసం 12 కోట్ల మేర ఖర్చు చేసినది నిజమా? కాదా?ఎటువంటి అభివృద్ధి చేయక ఆ ఓటర్ల పట్ల నిర్లక్ష్యపు చేష్టలతో విశ్వాసం కోల్పోయేలా వ్యవహరించడంతో వారంతా తెలుగు దేశం పార్టీ పట్ల అనుకూలంగా ఉంటారనే దురాలోచనతో అదే ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు.అభివృద్ధి లేక కుంటుపడిన కనిగిరి నియోజకవర్గాన్ని ఉగ్రనరసింహారెడ్డి అయితేనే అభివృద్ధి చేస్తాడనే భావనలో ఓటర్లు ఉన్న నేపథ్యంలో ఇలాంటి ఓటర్లను ఎలాగైనా తీసేయాలనే కుట్ర చేస్తున్నాడని తెలిపారు.దొంగ మార్గాల్లో వాళ్ల ఓట్లు వారే తొలగింపుకు ఫార్మ్ 7 పెట్టినట్లుగా వైసీపీ నాయకులే దరఖాస్తు చేశారంటే ఎంత దుర్మార్గానికి ఒడిగడుతున్నారో అర్థం అవుతుందన్నారు.నాన్ లోకల్‌గా వచ్చి లోకల్ ఓట్లను తొలగించే కుట్రపూరిత రాజకీయం చేస్తున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. ఇక్కడే ఇల్లు, భూములు ఉన్నాయి..పొట్ట కూటి కోసం తాత్కాలికంగా వలస వెళ్తే అది కారణంగా చూపి దొంగ మార్గంలో ఓటర్లకు సంబంధం లేకుండా ఆ ఓట్లు తొలగించేందుకు కుట్ర చేయడం వాస్తవం కాదా... వాడుకుని వదిలేయడం మీ పార్టీలో పై నుంచి కిందిస్థాయి వరకు అలవాటన్నారు.డిసిసిబి చైర్మన్‌కు డబల్ ఓట్లు, ఎంపీపీకి డబల్ ఓట్లు ఉంటే ఇలా ఎన్నో డబల్ ఓట్లు ఉన్న వైసీపీ నాయకులు ఓట్లు తొలగింపులో మీ నిజాయితీ, చిత్తశుద్ధి చూపించాలన్నారు.ఇలాంటి డబల్ ఓట్లు, సుమారు 10 వేలకు పైగా డెత్ ఓట్లు ఉన్నట్లు గుర్తించి వాటిని తొలగించాలని ఆధారాలతో అధికారులకు వినతిపత్రం ఇచ్చినది తెలుగుదేశం పార్టీయేనని తెలిపారు. స్థానికేతరుడువి అయిన నీకు ఈ నియోజకవర్గ అభివృద్ధి గురుంచి ఏమి పట్టించుకుంటావు. ఈ సమావేశంలో టీడీపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, వేమూరి రామయ్య, పిచ్చాల శ్రీనివాసుకురెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, వివిఆర్ మనోహరరావు, తమ్మనేని వెంకటరెడ్డి, కరణం అరుణ, గుడిపాటి ఖాదర్, షేక్ ఫిరోజ్, అహ్మద్, బుల్లా బాలబాబు, వీరయ్య, సత్తిరెడ్డి, మాచర్ల, సీహెచ్ తిరుపాలు, వాజీదా బేగం, దొరసాని, పార్వతి, నారాయ నమ్మ, హాజరత్ రెడ్డి, చెన్నయ్య, శ్రీనివాసులు రెడ్డి, మిన్ను, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ సుబ్బారావుకు నివాళులు అర్పించిన వేగేశన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ పసుపులేటి సుబ్బారావు ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు వై భూపతిరావు ,నక్కల వెంకటస్వామి ,షేక్ బాజి ,దామర్ల సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

## లంకెవానిదిబ్బ గ్రామం నుంచి టీడీపీలో చేరిక



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం లంకెవాని దిబ్బ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు బుధవారం మాజీ ఉప ఎంపీపీ కోపనాతి రాజశేఖర్ ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సమక్షంలో టిడిపి లో చేరారు. గ్రామం నుంచి తమ్ము సాయిబాబు, రామారావు, లవకుశులు, అర్జునరావు, సాంబశివరావు, సాయి, భూశంకర్, దత్త, సోమేశ్వరావు, వెంకటేశ్వరావు, బసవరాజు, సాయితేజ, రామంజనేయులు, అర్జున రావు, చెన్ను రవికుమార్, కోపనాతి బాబురావు, చింత వెంకటేశ్వరరావు, తమ్ము శ్రీను, డేవిడ్ మరియు మరికొంత మంది వైఎస్సార్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీ లో చేరారు వీరికి ఎమ్మెల్యే అనగాని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన గరికపాటి



దర్శి, మేజర్‌న్యూస్: క్విస్ విద్యా సంస్థలు అధినేతకు దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు గరికపాటి వెంకట్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. క్విస్ విద్యా సంస్థలు అధినేత నిడమానూరి నాగేశ్వరరావుకు జనసేన నాయకులు గరికపాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాగేశ్వరరావు ది స్వగ్రామం మండలంలోని కెల్లంపల్లి. గత కొంత కాలం క్రితం ఒంగోలులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసి అక్కడే ఉంటున్నాడు. ఆయనను వెంకట్ కలసి, శాలువా, పూలమాలలుతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మంద కృష్ణ మాదిగను కలిసిన ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: ఢిల్లీలో ఎమార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగను కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రన రసింహారెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే ఎన్నికల్లో తన గెలుపుకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల సమయంలో కనిగిరి ప్రాంతానికి వచ్చి తన సామాజిక వర్గ ఓటర్లును కలసి ప్రచారం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు.

### తెలుగుదేశం పార్టీ ని గెలిపించుకొని

# మీ భవిష్యత్ కు బంగారు బాట వేసుకోండి: నరేంద్ర వర్మ



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గములోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట,భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా నేడు బాపట్ల మండలంలోని పూండ్ల గ్రామం లో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురుంచి వివరించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాబో యే ఎన్నికలో వైసీపీ అరాచక పాల నకు ఓటు తో బుద్ధి చెప్పాలన్నారు ఒక్క అవకాశం పేరు తో అధికారం లోకి వచ్చిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాలలో దోపిడీ చేసిందన్నారు. వైసీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఒక్క పంట కాల్వలు కూడా బాగు చేయలేదన్నరు.అదే విధంగా గ్రామాలలో కనీసం త్రాగు నీరు సౌకర్యం కల్పించలేదు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. ఆడ బిడ్డ నిధి కింద మహిళలకు ప్రతి నెల రు.1500ఇస్తా మన్నారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను వారికి అందజేసి తనని ఆశీర్వాదిం చాలని కోరా రు. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టీడీపీలోకి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అశోక్



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ ఉపాధ్యక్షుడు, నాగరాజుపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నేత, దాసం అశోక్ కుమార్ తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో అశోక్ కుమార్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరి అశోక్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో పనిచేశామని గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోకపోగ వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యా యన్నారు. వైసీపీ అసమర్థ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు భవిష్యత్తుపై భరోసా లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. రాష్ట్రం గాడిలో పడాలంటే మళ్ళీ చంద్రన్న పాలన ఆవశ్యకత ఉందని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారన్నారు. దీనికి ఉదాహరణ వైసీపీ యువనేత అశోక్ పార్టీలో చేరడం అన్నారు. పర్చూరు నియోజకవర్గంలో పాటు రాష్ట్రాన్ని అద్భుత ఆంధ్రప్రదేశ్‌గా స్వర్ణాంధ్రగా మార్చడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. ప్రజలు, మేధావులు, అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి అభివృద్ధి సంక్షేమం చేసే తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలన్నారు. అశోక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, ఆయన పని తీరు నచ్చి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారిత నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే దిశగా ఆయన చేసిన కృషి అభివృద్ధి ఆయన వైపు తిప్పాయన్నారు. సాంబన్నపై నమ్మకం, ఆయన పట్టుదల, విజన్ నన్ను ఆకర్షించాయన్నారు.

# వైసీపీలో పదవులన్నీ ఒక సామాజిక వర్గానికేనా?



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో వైసీపీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన నాయకులను గుర్తించకుండా శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ కేవలం తన సామాజిక వర్గానికి చెందిన నాయకులకు ముఖ్యమైన పదవులు కట్టబెట్టి ఇతర సామాజిక వర్గాలకు నామమాత్రంగా పదవులు ఇవ్వడంపై మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త నియోజకవర్గ వైసీపీ నాయకులు ముత్యాల భారతి నారాయణరెడ్డి(సర్పంచ్) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం పత్రికాప్రకటన చేసిన నారాయణరెడ్డి మాట్లాడుతూ మండలంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైసీపీని స్థాపించినప్పటి నుండి ఓదార్పుయాత్ర, ప్రజాసంకల్ప పాదయాత్రలో పాల్గొని పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి కనిగిరి నియోజకవర్గంలో వైసీపీని బలోపేతం చేసి గతఎన్నికల్లో అధిష్ఠానం ఆదేశాల మేరకు శాసనసభ్యులుగా బుర్రా మధుసూదన్ యాదవ్ గెలుపు కోసం పనిచేసి కులమత వర్గాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజల అండదండలతో భారీ మెజారిటీతో గెలిపించామని అవన్నీ మరచిపోయిన ఎమ్మెల్యే తనసామాజిక వర్గానికి చెందిన నాయకులకు ప్రభుత్వపరంగా పార్టీపరం గా పదవులు కట్టబెట్టి ఇతర సామాజిక వర్గాలకు అన్యాయం చేస్తున్నారని వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని శాసనస భ్యులు చెపుతున్నారని ఇతర బిసివర్గాలలో పార్టీకోసం శ్రమించిన నాయకులు ఎమ్మెల్యేకు కనిపించలేదా అని మండలంలో ప్రభుత్వ పదవులు పార్టీముఖ్య పదవులలో తనసామాజిక వర్గానికి చెందిన తొమ్మిదిమందికి కట్టబెట్టారని వెంటనే శాసనసభ్యులు బుర్రా వ్యవహారశైలితో నియోజకవర్గంలో మండలంలో వైసీపి తీవ్రంగా నష్టపోతున్నట్లు వెంటనే అధిష్ఠానం రాష్ట్ర జిల్లానాయకులు చొరవ తీసుకుని వైసీపీ ఆవిర్భావం నుండి పార్టీకోసం కష్టపడిన నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలని లేనిపక్షంలో పార్టీ తీవ్రంగా నష్టపోతున్నట్లు ముత్యాల నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# వైసీపీ కల్తీ మద్యంతో యువతను తప్పుదోవ పట్టిస్తుంది: ఎమ్మెల్యే అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కల్తీ మద్యంతో యువతను తప్పుదోవ పట్టిస్తుందని రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం బుధవారం గుళ్ళపల్లి గ్రామం లో నిర్వహించారు. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఈ నాలుగున్నర సంవత్సరాలలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ప్రజలకు ఒరిగిందేమీ లేదు అన్నారు. అంగన్వాడి కార్యక ర్తలు గత 15 రోజుల నుండి నిరా హార దీక్ష చేస్తున్నప్పటికీ వారి గురించి పట్టించుకోకపోవడం జగన్మోహన్ రెడ్డి యొక్క అహంకా రానికి నిదర్శనం అన్నారు. తన సైన్యం అంటూ చెప్పుకుంటున్న వాలంటీర్లు కూడా జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నిరాహార దీక్షలు చేయటం తన నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. కరెంటు రేట్లు ఆకాశం అంటుతున్నాయన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా నిలబెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. కమిషన్ల కోసం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహి స్తూ కోట్ల రూపాయలు కమిషన్ తీసుకుంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాది రామకృష్ణ, దివి రాంబాబు, ఎం ఆర్ కే మూర్తి, పి. కుమార్ స్వామి ఉప్పాల సాంబశివరావు, కాటూరు నాగే శ్వరావు, తాత సీతయ్య, బట్టు సుధాకర్, వంగర చక్రవర్తి, కాటూరి ఏడుకొండలు, మోర్ల సీతారా మ య్య, తాత ఏడుకొండలు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, నాగుల పున్నారావు, ఉయ్యూరు శివకృష్ణ,అక్కల రామసుబ్బారెడ్డి, వంగర మనోహర్ సీతారెడ్డి వీరంకి వెంకట శివ, దుళ్ల సురేష్, మొహ మాటం పృథ్వి, కలగంటి హరిహర కుమార్, కాటూరు శ్రావణ్ కుమార్, కాటూరు శ్రీహరి, ఈ ఊరి దుర్గాప్ర సాద్, రావూరి అప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీతోనే గ్రామాల అభివృద్ధి

### పంచాయతీ నిధులు దోచుకున్న ఘనత జగన్ రెడ్డిదే

### టీడీపీ సర్పంచులు, మాజీ సర్పంచులతో ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ సర్పంచులు, మాజీ సర్పంచులు ముఖ్య నాయకులతో సమావేశమైన అశోక్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని, పంచాయతీ నిధులను దోచుకున్న ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని, నాడు తెలుగుదేశం హయాంలో గ్రామాలలో అభివృద్ధి చేస్తే నేడు దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారని, మళ్ళీ గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశంతోనే సాధ్యమని, మన గ్రామాల్లోని సమస్యలను గ్రామ వికాసం ద్వారా టీడీపీ అధినేత దృష్టికి తీసుకెళ్ళి, తెలుగుదేశం అధికారంలోకి రాగానే గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు, తెలుగుదేశం సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ, మాజీ ఎంపీటీసీలు, మండల ప్రధాన కార్యదర్శులు, కౌన్సిలర్లు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కారణాల వల్ల 2024లో పోటీ నుండి తప్పుకుంటున్నా

### – పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని తమ నివాస గృహంలో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ నా ఆరోగ్య కారణాల వల్ల 2024 అసెంబ్లీ ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం నుండి పోటీ నుండీ తప్పుకుంటున్నాను. అయితే నేను వైసిపి పార్టీలోనే కొనసాగుతున్నాను తాను పార్టీ మారుతున్నానని వస్తున్న ఆరోపణలు అవాస్తవం కావాలని కొందరు నా పై దుష్ప్రచారం చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి ఆశీస్సులతో మొదటి సారి నేను ఎమ్మెల్యే అయ్యాను. తనను తన కుటుంబాన్ని కొందరు టార్గెట్ చేసి కించపరుస్తూ కులం పేరుతో కూడా దూషించారు. డబ్బులు తీసుకొని రాజకీయాలు చేసే వ్యక్తిని నేను కాదు. జిల్లా రాజకీయ పెద్దలు కూడా పట్టి పట్టనట్లు ఉన్నారు. 2024 తాను పోటీ చేయనని ముఖ్యమంత్రి జగన్ వద్ద చెప్పా కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒప్పుకోలేదు. చివరి వరకు జగన్‌తోనే తన రాజకీయ ప్రయాణం కొనసాగిస్తానని ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు.

## జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్‌కు తన్వీ



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణానికి చెందిన ప్రముఖ మత్తు వైద్యులు డాక్టర్ శ్రీనివాసరావు కుమార్తె మంచాల తన్వీ టేబుల్ టెన్నిస్ ఆటలో అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (జాతీయ స్థాయి) విభాగంలో ఎంపిక అయినది. తన్వి విజయవాడ లోని శ్రీ చైతన్య విద్యా సంస్థలో 9వ తరగతి చదువుతున్నట్లు తన్వి తండ్రి డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. కందుకూరు ప్రాంతం నుండి జాతీయ స్థాయికి ఎదిగిన తన్వీ మరెన్నో విజయాలు సాధించాలని పట్టణంలోని పలువురు వైద్యులు కొనియాడారు.

# సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తాం:ఎమ్మెల్యే గొట్టిపాటి



పంగులూరు , మేజర్ న్యూస్ : టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో సంపద సృష్టించి సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తామని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జొన్న తాలి లోని క్యాంపు కార్యాలయంలో జె పంగులూరు మండలంలోని కొండమూరు బల్లికురవ మండలంలోని కొప్పెరపాడు, గ్రామాల బూత్‌ఓటరు పేజీ నేస్తం సభ్యులతో బుధవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన మినీ మేనిఫెస్టో ను ఇంటింటికి వెళ్లి వివరించాలని, భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు పూర్తి చేయాలని, ఓట్లు చేర్పులు, తొలగింపులపై స్థానిక బిఎల్‌ఓలతో నిత్యం సంప్రదించాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా జగన్ రెడ్డి పాలనలో చేయడానికి పనిలేదు, సరైన సంపాదన లేదు.ధరలు చూస్తే కరెంటు బిల్లు నుంచి కూరగాయల వరకూ అన్నిటి మీదా రేట్లు పెరిగి సామాన్య ప్రజల బతుకు భారంగా మారిందని, జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో పేదలను నిరు పేదలుగా మార్చారని తెలిపారు, గ్రామాలలోని నేతలు ఇంటింటికి వెళ్లి ఆ కుటుంబానికి చేకూరే ప్రయోజనం గురించి వివరించాలని సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు దేశంలో శ్రీకారం చుట్టిందే తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు ఓటరు జాబితాపై పూర్తి అవగాహన, పట్టు కలిగి ఉండాలని సూచించారు. అధికార పార్టీ నాయకులు వ్యవస్థలను అడ్డుపెట్టుకొని రానున్న రోజులలో అరాచకాలు, అన్యాయాలు చేయడానికి కూడా వెనుకాడని పరిస్థితి ఉందని అన్నారు. అన్నింటిని తిప్పికొడదాం, అభ్యంతరాల స్వీకరణకు జనవరి 12వ తేదీ వరకు ఎన్నికల సంఘం పొడిగించడం జరిగిందని, మరొకసారి దొంగ ఓట్లను గ్రామాలలో లేని ఓట్లను గుర్తించి ఎలక్షన్ కమిషన్ వారికీ ఫిర్యాదు చేయాలని సూచించారు. మనమందరం కలిసికట్టుగా కష్టపడదాం ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలలో ఎండగడదాం రాష్ట్ర ప్రభుత్వ అరాచకాలను, అన్యాయాలను ప్రశ్నిద్దామని, అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# నాసిరకం భోజనం పెడుతారా?

### ఏరియా వైద్యశాల పరిశీలన

### రోగులకు అందని టిఫెన్,

### గైనికాలజీ లేకుండానే కాన్పులు

### కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టి చర్యలు తీసుకోవాలి

### ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరులోని ఏరియా వైద్యశాలను కందుకూరు టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఆసుపత్రిలోని వార్డులలో పర్యటించి అక్కడి పరిస్థితులను గమనించారు. అనంతరం రోగులకు అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రోగులు భోజనం సరిగాలేదని, ఉదయం టిఫెన్ ఇవ్వడం లేదని నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. 150 మంది వరకు రోగులు ప్రతిరోజు ఉదయాన్నే బయటనుంచి అల్పాహారం తెచ్చుకొని తింటున్నామని, ఆసుపత్రి సిబ్బందిని అడిగితే ఇక్కడింతే అని చెబుతున్నారని వాపోయారు. మధ్యాహ్నం, రాత్రికి సరఫరా చేస్తున్న భోజనం నాసిరకంగా ఉందని, తినలేక పోతున్నామని రోగులు తెలిపారు. అదికూడా ఒకట్రెండు కూరలు మాత్రమే ఇస్తున్నారని, పెరుగు అసలు ఇవ్వడం లేదని చెప్పారు. భోజనం నాణ్యత గురించి అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. గర్భిణీలు, బాలింతలకు ప్రతిరోజు ఇవ్వాల్సిన గుడ్డు, అరటిపండు, చిక్కి పూర్తిగా ఇవ్వడం మానేశారని పలువురు మహిళా రోగులు తెలిపారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతలతో ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు ఫుడ్ కాంట్రాక్టర్, సక్రమంగా భోజనం సరఫరా చెయ్యకపోతుంటే ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన నిలదీశారు. ఫుడ్ కాంట్రాక్టర్ పై ఒకసారి ఉన్నతాధికారులకు కంప్లైంట్ చేశామని, అయినా వారు పట్టించుకోలేదని సూపరింటెండెంట్ సమాధానమిచ్చారు. అనంతరం నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ, రోగుల పట్ల వైసిపి ప్రభుత్వం ఎంత నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తుందో కనిపిస్తోందన్నారు. రోగులకు భోజనం సరఫరా చేసేందుకు రోజుకు ఒక్కొక్కరికి ప్రభుత్వం రూ.80లు చెల్లిస్తున్నట్లు చెబుతోందని, అలాంటప్పుడు బ్రేక్‌ఫాస్ట్ ఎందుకు పెట్టడంలేదని నాగేశ్వరరావు ప్రశ్నించారు. భోజనం నాసిరకంగా పెడుతున్న కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టు లో పెట్టాలని, అతనిపై చర్యలు తీసుకోవాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ హోదాలో ప్రతినెల సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారో అర్థం కావడం లేదని, నెలకొక సమావేశం పేరుతో హడావుడి చేయడం తప్ప దానివల్ల ఎలాంటి ఉపయోగం లేదని నాగేశ్వరరావు విమర్శించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పార్టీ నాయకులు గోచిపాతల మోషే, పొడపాటి మహేష్, షేక్ మున్నా, సవిడి బోయిన వెంకట కృష్ణ, ఇతర నాయకులు ఉన్నారు.

## వినియోగదారుల చట్టంపై అవగాహన పెంచుకోవాలి: జేసీ శ్రీనివాసులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా స్థాయి వేడుకలు బుధవారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ఉదయ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టరు డా. శ్రీనివాసులు, జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు శ్రీదేవిలు హాజరైయ్యారు. ప్రజలు చేసే కొనుగోళ్లలో ఏ విధమైన అవకతవకలు లేకుండా మోసపూరితమైన అమ్మకాలు వినియోగదారుల చట్టం ఉపకరిస్తుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. వినియోగదారుల చట్టం ద్వారా కలిగే రక్షణలు, అ రక్షణ పొందడానికి చేయవల్సిన విధి విధానాలు వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు శ్రీదేవి, వినియోగదారుల కమిషన్ సభ్యురాలు సామీర వివరించారు. జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్, ఏపీఎస్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్, తూనికలు, కోలతలు శాఖ అధికారి, ఆహార భద్రత జిల్లా అధికారి, జిల్లా మేనేజర్ సివిల్ సప్లయి కార్పొరేషన్, ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మ, జిల్లా విద్యా అధికారి, వివిధ ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు తమ తమ శాఖల ద్వారా వినియోగదారులు పొందే రక్షణలను వివరించారు. వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, ఇమ్మానియేలు, ఏనుగుల సురేష్, మాగులూరి నాగేశ్వరరావు మొదలయిన వారు వివిధ సమస్యలను లేవనెత్తారు సంబంధిత శాఖల అధికారులు సంతృప్తికరమైన సమాధానాలు చెప్పారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలను సమర్థవంతంగా నిర్వహించిన విద్యాశాఖకు చెందిన, వెంకటరావు, షమియుల్లా, శౌరిలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమం ముగింపులో పాఠశాల, కళాశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతితో పాటు ప్రసంశ పత్రం అందజేశారు.

## ఎమ్మెల్యే ఆఫీసును ముట్టడించిన అంగన్వాడీలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు క్యాంప్ ఆఫీసును బుధవారం ముట్టడించారు. మల్లవరంలోని ఎమ్మెల్యే ఆఫీస్ వద్ద అంగన్వాడీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యాలయంలో ఎమ్మెల్యే లేకపోవడంతో గోడకు నోటీసును అతికించి దీక్షా శిబిరం వద్దకు వెళ్లి తమ నిరసనను కొనసాగించారు. సమ్మెను ఉద్దేశించి అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే.సుబ్బరావమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చల పేరుతో పిలిచి కాలయాపన చేస్తుందో కానీ తమ సమస్యలను పరిష్కరించే విధంగా ఆలోచన చేయడం లేదని దుయ్యబట్టారు. ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు సమ్మెను విరమించేదే లేదని తేల్చి చెప్పారు. సమ్మెకు అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి అన్నపూర్ణ, ప్రశాంతి, సుబ్బమ్మ, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీకాంత్ మద్దతు తెలిపారు. సిఐటియు నాయకులు బంకా సుబ్బారావు, ఆంజనేయులు, ఆదిలక్ష్మి, ధనలక్ష్మి, జయప్రద, లక్ష్మి, సుజాత, నాగలక్ష్మి, అంగన్వాడీలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రతాప్‌రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని హాజీపురం గ్రామానికి చెందిన మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి ఐపీఎస్ అధికారి, మాజీ ఆర్టీసీ ఎండిని కనిగిరి ఏఎంసీ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి కనిగిరి నియోజకవర్గ రైతులు పడుతున్న సమస్యలుపై వివరించారు. వివరించిన వారిలో కనిగిరి నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షులు గాయం రామిరెడ్డి, హనుమంతునిపాడు మండల టిడిపి కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య తదితరులు ఉన్నారు.

## 2వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమయంలో భాగంగా గిద్దలూరులో కూడా మున్సిపల్ కార్మికుల సమ్మె రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ ఆవులయ్య మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ జీవో నెంబర్ 30 ప్రకారం కార్మిక శాఖ ప్రాతిపదికన వేతనాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందు అసెంబ్లీలోను, బయట పాదయాత్రలోను మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ మన ప్రభుత్వం అధికారం రాగానే ఆరు నెలలో పర్మిట్ చేస్తానని, సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తానని, పర్మిట్ సిబ్బందికి సిపిఎస్‌ను వారం రోజుల్లోనే రద్దు చేస్తామని హామీలు ఇచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇంతవరకు ఆ హామీలు అమలు కాలేదు. కేంద్ర ప్రభుత్వంలో మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానాల వలన ఐదు సంవత్సర కాలంలోనే అన్ని ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో మనం ఎలా బతకాలి? కుటుంబం పోషించాలని, అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్, గ్రాట్యుటీ, పెన్షన్ ఇవ్వాలని, విలీన పంచాయతీలు, కరోనా, వరదలు, కొత్తగా తీసుకొస్తున్న కార్మికులకు ఆప్కాస్ జీతాలు హెల్త్ అలెవెన్సులు, క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18500లు కనీసం జీతం ఇవ్వాలని కోరుతూ అన్ని పనులను బంద్ పెట్టి సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జి.నాగయ్య, డి.వెంకటయ్య, డి.సుందర రావు, వెంకట్రావు, మౌలాలి, సిఐటియు మండల కార్యదర్శి బి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాశినాయన ఆరాధన



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కోడలిలోని ఆనందాశ్రమంలో కాశినాయన ఆరాధన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆరాధన సందర్భంగా భైరవానంద స్వామి గణపతి పూజ పుణ్య వాచకం మహన్యాస పూర్వం మంత్రపుష్పం కాశినాయన అష్టోత్తర శతనామావళి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇండ్లచెరువు గ్రామానికి చెందిన సాధం రామయ్య కుటుంబ సభ్యులు స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. వచ్చిన భక్తులకు దొనకొండ ఎంపీపీ బోరిగొర్ల ఉషా మురళి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## 16వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె



గిద్దలూరు, మేజర్‌న్యూస్: సమ్మెలో భాగంగా అంగన్వాడీల సమస్యలపై గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ సభ్యులు అన్న వెంకట రాంబాబు జోక్యం చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గిద్దలూరు శాసనసభ సభ్యులు అన్న వెంకట రాంబాబు కార్యాలయాన్ని అంగన్వాడీ వర్కర్లు ఆయాలు ముట్టడి చేయడం జరిగింది. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు గత 16 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ఈ రాష్ట్రంలో ఉన్న ఎమ్మెల్యేలు మంత్రులు చూస్తూ ఊరుకున్నారే తప్ప సమస్య పరిష్కారం చేయట్లేదని అన్నారు. సమ్మెను ఎక్కువ కాలం కొనసాగిస్తే ప్రభుత్వానికే నష్టం వాటిల్లుతుందని రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను త్వరగా విరమింపజేసి గ్రామీణ ప్రాంతాలు ఉన్న చిన్నపిల్లలకు బాలింతలకు గర్భవతులకు పౌష్టికాహారం అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలను ఐక్యం చేసి అంగన్వాడి సమ్మెకు మద్దతుగా వీధుల్లోకి రావాల్సి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు డి.స్వర్ణ, బేస్తవారిపేట ప్రాజెక్టు అధ్యక్షురాలు సరళ దేవి, సిఐటియు నాయకులు టి.ఆవులయ్య, వి.నరసింహులు, అంగన్వాడి వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని వాలంటీర్ కబ్జా

**స్థలాన్ని పరిశీలించిన తాసిల్దార్ కెవి ప్రసాద్**



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ స్థలం కబ్జా కోరల్లో చిక్కుకుంది. ప్రధాన రహదారి పక్కనే ఉన్న భూమిలో యథేచ్ఛగా పునాదులు తీసి నిర్మాణం చేపడుతున్నారు. తతంగం నడుపుతోంది వాలంటీర్ కావడంతో యంత్రాంగం కిమ్మనడం లేదు. తూర్పు గంగవరంలో కొనసాగుతోంది ఈ కబ్జా పర్వం. తాళ్లూరు మండలం తూర్పుగంగవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కనున్న ప్రభుత్వ స్థలం ఆక్రమణలో చిక్కింది. అక్కడ స్థలాల ధరలకు రెక్కలు రావడంతో అక్రమార్కులు చెలరేగిపోతు న్నారు. ఆప్రాంతంలో సెంటు స్థలం ధర రూ.6లక్షల వరకూ పలుకుతోంది. తాజాగా ఆసుపత్రి ప్రహరీ పక్కనున్న స్థలాన్ని ఆ గ్రామానికి చెందిన వారు ఆక్రమించి పక్కాగా భవన నిర్మాణాన్ని చేపట్టారు. గతంలో ఆ స్థలానికి ఉత్తరం వైపున తూర్పు గంగవరం-చీమ కుర్తి ప్రధాన రహదారి మార్జిన్లో బంకును ఏర్పాటు చేసుకొని వారు చిరు వ్యాపారం చేసేవారు. ఇటీవల తుఫాన్ తాకిడికి అక్కడి రేకుల పాక దెబ్బతింది.

ఈ నేపథ్యంలో ఆ బంకుకు వెనుకవైపునున్న ప్రభుత్వ స్థలంపై వారి కన్ను పడింది. చిరు వ్యాపారి కుమారుడు ప్రభుత్వ స్థలం కబ్జాకు తెరలేపాడు. అతను వాలంటీర్ కావడంతో అధికారపార్టీ నేతల, కొందరు అధికారుల ఆశీస్సులుండడంతో పునా దులు తీసే పనులు మొదలుపెట్టాడు.

స్థానికంగా ఉండే ప్రభుత్వ సిబ్బంది సహకారాన్ని తీసుకొని ఆక్రమణకు పాల్పడి తూర్పు గంగవరంలోని పీహెచ్సీ పక్కన ప్రభుత్వ స్థలంలో పునాదుల నిర్మాణం చేపడుతున్నాడు. ఇక్కడ దాదాపు సెంటున్నర స్థలంలో ఇప్పటికే పునాదుల నిమిత్తం గుంతలు తీయించారు. దీని విలువ దాదాపు రూ.9లక్షల వరకూ ఉంటుంది. తాళ్లూరు తహసీల్దారు కేవీ ప్రసాద్‌ని సంప్రదించగా వెంటనే అక్కడి పరిస్థితిని పరిశీలిస్తామన్నారు. ఆక్రమణలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చర్యలు చేపడతామని హెచ్చరించారు. కబ్జా జరిగ్గే ప్రదేశాన్ని పరిశీలించారు.

# ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలి

**తహసిల్దార్‌కు వినతిపత్రం అందించిన ఉపాధ్యాయులు**



అద్దంకి మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బాబురావు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ సుబ్బారెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ 2019 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు, మరియు పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ, డి ఏ లు సకాలంలో అందజేస్తామని ఉపాధ్యాయులతో స్నేహపూరిత వాతావరణం ఉండేలా చూస్తానని హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన దానికి భిన్నంగా మెరుగైన పిఆర్సి, సకాలంలో డిఏలు ఇవ్వకపోగా ఒకటవ తేదీన రావాల్సిన జీతం కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రతినెల 17వ తేదీ వరకు జీతాల కోసం, పెన్షన్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆగస్టు 24వ తేదీన జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో సెప్టెంబర్ నాటికి అన్ని బకాయిలు చెల్లిస్తామని మంత్రివర్గ ఉప సంఘం, ఆర్థిక శాఖ అధికారులు ఇచ్చిన హామీ ఈనాటికి కూడా నెరవేర్చలేదన్నారు. ఫలితంగా 18 వేల కోట్లకు పైగా ఆర్థిక బకాయిలు ఉద్యోగులకు చెల్లించ వలసి వచ్చిందన్నారు. ఒకపక్క సాక్షాత్తు ముఖ్యమంత్రి అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగైందని చెబుతుండగా ఆర్థిక శాఖ అధికారులు మాత్రం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతుండటంతో ఇద్దరిలో ఎవరి మాటలు విశ్వసించాలో తెలియటం లేదన్నారు. తమకు రావాల్సిన బకాయిలు చెల్లింపుకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో పోరాటు చేపట్టడం జరిగిందన్నారు. కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రతి నెల మొదటి తేదీన జీతాలు చెల్లించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గంగాధర్, ఇట్టా రామారావు, పూర్ణచంద్రరావు, సర్వేశ్వరరావు, కృష్ణారావు, చెన్నయ్య, హరిబాబు, తదితరులు ఉన్నారు.

## మనస్థాపంతో చెరువులో పడి యువకుడు ఆత్మహత్య



టంగుటూరు,మేజర్‌న్యూస్: కుటుంబ సమస్యల నేపథ్యంలో మనస్థాపన చెంది చెరువులో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని ఎం.నిడమనూరు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం కొండేపి మండలం, కొండేపి గ్రామానికి చెందిన లక్కీ హరీష్ (26) కుటుంబ సమస్యలు కారణంగా మనస్థాపంచింది కొండేపి నుండి బయలుదేరి మండలంలోని ఎం. నిడమనూరు చెరువు వద్దకు చేరుకొని తాను చనిపోతున్నట్లు తన అన్నకు ఫోన్ చేసి తెలిపినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం మృతుని ఫోను సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెతుక్కుంటూ ఎం.నిడమనూరు గ్రామంలోని చెరువు వద్ద మృతినిద్విచక్ర వాహనం, చెప్పులు ఉండటంతో పోలీసులకి సమాచారం అందించినట్లు తెలిపారు. సమాచార అందుకున్న పోలీసులు చెరువులోని మృతుని దేహాన్ని బయటికి తీసి ఒంగోలు పోస్ట్ మార్టంకు పంపించినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్సై ఖాదర్ బాషా పరిశీలించి హరీష్ మృతి గల కారణాలను కుటుంబ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఖాదర్ బాషా తెలిపారు.

## 'ఇరుముడి'లో జడ్పి చైర్‌పర్సన్ వెంకాయమ్మ



దొనకొండ, మేజర్‌న్యూస్: ఆనందాశ్రమంలోని అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరుని ఆలయంలో దొనకొండ ఎంపీపీ బోరిగొర్ల ఉషారాణి భర్త మురళి శివమాల ధరించి దీక్ష పూర్తి చేసుకొని బుధవారం ఇరుముడి కట్టుకొని శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొని కాశీ విశ్వేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి కట్టుకున్న స్వాములకు పూలదండలు వేసి సాగనంపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, ఐలూరు శ్రీనివాస్ రెడ్డి, తమ్మినేని సుబ్బారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేతి వృత్తి కూలీలకు ప్రభుత్వం ఆర్థిక చేయూత ఇవ్వాలి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: కోటి విద్యలు కూటి కొరకే అన్న సామెతలు గుర్తొస్తే పాత గోని సంచులు చేతివృత్తిగా నిత్యం చినిగిన గోనె సంచులు కుట్టి ప్రభుత్వం నుండి ఎలాంటి రుణ సహాయం లేకుండాజీవనం సాగి స్తున్న ఓ నిరుపేద వర్గాలకు చెందిన కూలివైన మిది. పంటలు పండించే రైతు నుండి సామాన్యుడి వరకు పంటలు పండించిన వ్యాపారం చేసి సరుకులు రవాణా చేసుకోవాలన్న గోనె సంచులు ఎంతో అవసరం ఆ గోనె సంచులు చిరిగిన మరమ్మతు చేసుకోవాలంటే అందరి పని కాదు. చేతివృత్తుల్లో కొంతమందికే గోతాలు కుట్టి వ్యాపారులకు రైతుకు అందించి కొందరు జీవిస్తుంటారు. అదే నేపథ్యంలో పల్నాడు జిల్లా ఎనమదల గ్రామం నుండి త్రిపురాంతకం వచ్చి రైసుమిల్లుల వద్ద రైతుల వద్ద చిరిగి పోయిన గోతాలను మరమ్మతు చేసి జీవిస్తుంటామని ఎనమదల గ్రామ పేద కుటుంబానికి చెందిన షేక్ హుస్సేన్ సాహెబ్ తెలిపాడు. పంటల సీజన్లో గ్రామాల్లో తిరిగి చిరిగిన గోతాలను మరమ్మతు చేసి ఉదయం నుంచి సాయంత్రం వరకు అదే పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకు నేందుకు నిత్యం తన గ్రామం నుండి త్రిపురాంతకం మండలంలోని గణపవరం, త్రిపురాంతకం, రాజుపాలెం, మేడపి తదితర గ్రామాల్లో వద్దకు వచ్చి గోనె సంచులు కుట్టి జీవనం సాగిస్తున్నామని తమలాంటి వారికి ప్రభుత్వం చేతివృత్తుల కింద బ్యాంకుల ద్వారా రుణ సహాయం అందిస్తే ఇంటి వద్దనే కొత్తసంచులు తయారుచేసి అవసరమైన రైతులకు మిల్లర్లకు విక్రయించి జీవనం చేస్తామని ఈ ప్రభుత్వంలో ఎలాంటి సదుపాయం అందించకపోగా చేతివృత్తులను గుర్తించడం లేదని హుస్సేన్ సాహెబ్ ఆవేదన వ్యక్తం చేశారు. చేతివృత్తులకు సహాయం అందించి ప్రభుత్వం చేయూతగా బ్యాంకుల్లో రుణ సదుపాయం కల్పిస్తే మాలాంటి వారికి జీవనం మెరుగుపడుటమే కాక మరికొందరికి జీవనం కల్పిస్తామని హుస్సేన్ సాహెబ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# బిజెపి నూతన నియోజకవర్గ కార్యాలయం ప్రారంభోత్సవం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు పీవీ శివారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో భారతీయ జనతాపార్టీ చేయు అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించవలెనని పేర్కొన్నారు. మన ప్రధాన మంత్రి మోడీ చేయు అనేక విధములైన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సెగ్గం శ్రీనివాసరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి పిడతల రమేష్ రెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు యాదవ్, జిల్లా మేధో కమిటీ నెంబరు రెడ్డి మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టిమల్ల పుల్లయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కంచర్ల ప్రవీణ్ కుమార్ గౌడ్, జిల్లా ఓబీసీ కార్యదర్శి నున్న వీర చక్రం, ఓబీసీ జిల్లా కార్యదర్శి బడకురవ పాండు యాదవ్, గిద్దలూరు రూరల్ అధ్యక్షుడు కాకు నూరి తిరుపాల్ రెడ్డి, రాచర్ల అధ్యక్షుడు మీనిగా రాజగోపాల్ రెడ్డి, కొమరోలు అధ్యక్షుడు వెంకట రామిరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సిహెచ్ రామకృష్ణారెడ్డి, శీలం అంకిరెడ్డి, బాలు కోటిరెడ్డి, చింత బ్రహ్మం, జిల్లా కిసాన్ మోర్చా సెక్రెటరీ మీనిగా మురళీమోహన్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా సెక్రటరీ కే.పుల్లయ్య, బిజెపి కార్య కర్తలు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని యుటిఎఫ్ ధర్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆర్డిఓ ఆఫీస్ ఎదురుగా యూటీఎఫ్ పోరు బాటలో భాగంగా 6 గంటల ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ప్రధాన ఉద్దేశం ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసినటువంటి పి.ఆర్.సి బకాయిలు, ఎపిజిఎల్ఐ క్లోజర్ల బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు, మరియు మెడికల్ బిల్లులు సిపిఎస్ ఇన్స్టాల్మెంట్లు దాదాపుగా 11462 కోట్ల రూపాయలు ఈరోజు ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసి ఉంది. ఈ డిమాండ్ల సాధనకై దశల వారి పోరాటంలో భాగంగా బుధవారం ఆరు గంటల ధర్నా నిర్వహించారు. జనవరి మూడో తేదీన జిల్లా కేంద్రాలలో ఏడవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాలని చెప్పేసి రాష్ట్ర సంఘం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీరారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించ వలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగులకు ఎలాంటి మేలు చేయలేదని ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవి కూడా నెరవేరలేదని, ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలన్నీ అలాగే పేరుకుపోయాయని, ఉపాధ్యాయులు తాము తీసుకోకపోయినప్పటికీ ఇన్కమ్ టాక్స్ చెల్లించారని ఇది ఎక్కడి న్యాయం అని తెలియజేశారు. మరో జిల్లా కార్యదర్శి ఎన్నా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రాంతీయ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వెంకటేశ్వర్లు, అల్లురెడ్డి నాసరయ్య, చంద్ర శేఖరయ్య, శ్రీనివాస నాయక్, వివిధ మండలాల నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మరియు మండలంలోని బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పరిమళ ఫౌండేషన్ చైర్మన్ బీ వి కృష్ణారెడ్డి, 16వ వార్డ్ కౌన్సిలర్ మేడం రమణ గోపాల్ రెడ్డి పాల్గొని యుటిఎఫ్ స్టడీ మెటీరియల్, ఆల్ ఇన్ వన్ టెస్ట్ పేపర్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టడీ మెటీరియల్, ఆల్ ఇన్ వన్ టెస్ట్ పేపర్లను విద్యార్థుల సద్వినియోగపరచుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన యుటిఎఫ్ స్టడీ మెటీరియల్ పంపిణీకి సహకరించిన రాంగోపాల్ రెడ్డి, ఆల్ ఇన్ వన్ టెస్ట్ పేపర్ల పంపిణీకి సహకరి ంచిన చారిటబుల్ ట్రస్ట్, కృష్ణారెడ్డిని పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు సుంకర శ్రీదేవి సునీత గొట్టిపాటి శ్రీదేవి మండవ నాగేశ్వరరావు బెంజిమెన్ విద్యార్థులు పాల్గొన్నారు. బొమ్మనంపాడు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు కోవి శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, దామా నాగేశ్వరరావు, పి.శంకర్రావు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాగొల్లు గ్రామ సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్రశేఖర్ అధ్యక్షతన ఆడుదాం ఆంధ్ర క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడలు వల్ల ఆరోగ్య పరంగా ఎంతో మేలు జరుగుతుందని, మనిషి జీవితంలో ఇది ఎంతో ప్రాముఖ్యతను ఇస్తుందని ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆణిముత్యాలను వెలికి తీయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. క్రీడాకారులందరికీ మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లేళ్లపల్లి చంద్రశేఖర్, కడియాల సుబ్బారావు, కార్యదర్శి భాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పిఆర్సీ బకాయిలు, అరియర్స్ ఇవ్వాలని ధర్నా



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పిఆర్సి బకాయిలు, అరియర్స్ ఒకటో తారీఖున జీతాలు ఇవ్వాలని బుధవారం ధర్నా గిద్దలూరులోని ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, గిద్దలూరు యుటిఎఫ్ అధ్యక్షులు సి.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పిఆర్ సి ఫైనల్ పేమెంట్లు సరెండర్ లీవులు వెంటనే చెల్లించాలని బుధవారం రోజు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గిద్దలూరులో కూడా నిర్వహించడం జరిగింది. ఈదుల రమణారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గొటికే రవీంద్రనాథ్ రెడ్డి, పిశివారెడ్డి, యుటిఎఫ్ కొమరోలు, రాచర్ల మండలాల అధ్యక్ష, కార్యదర్శులు శాయన్న, రంగారెడ్డి, బాలయ్య, కృష్ణారెడ్డి, యుటిఎఫ్ టీచర్స్‌కు మద్దతుగా విశ్రాంత టీచర్స్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన రావుల నరసింహారావు



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణ వైయస్సార్ సీపీ కార్యాలయంలో నెల్లూరు జిల్లా ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీ రావుల నరసింహారావు ఎమ్మెల్యే మహీధర్ రెడ్డిని కలసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ నిరంతరం మాకు సహాయ సహకారాలు అందిస్తూ. అన్ని విషయాల్లో మార్గ నిర్దేశకత్వం వహిస్తున్న ఎమ్మెల్యే మహిధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇదే విధంగా ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, నెల్లూరు జిల్లా నాయకులకు పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే విజయానికి నిరంతరం శ్రమిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ తోకల కొండయ్య, మైనార్టీ యువజన విభాగం జిల్లా సెక్రెటరీ షేక్. మహబూబ్ బాషా, ఆనందపురం మురళి, హరిబాబు, బిసి నెల్లూరు జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ దాసరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజుకు చేరిన మున్సిపల్ వర్కర్స్ సమ్మె



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుంచి నిరవేదిక సమ్మె చేపట్టడం జరిగింది. నిరవధిక సమ్మెలో భాగంగా రెండో రోజు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుమ్మ బాలనాగయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ రెగ్యులర్ చేస్తానని సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, జీవో నెంబర్ సెవెన్ అమలు చేస్తామని ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ డిస్క్ అలవెన్స్ ఇవ్వాలని అన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేయాలని, జగనన్న కాలనీలో ఇళ్లు ఏర్పాటు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు జిపి తిరుమలయ్య, సుబ్బరాయుడు, చెన్నకేశవులు, హిమాంశ హరి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా ఐఐటియుసి నాయకులు షేక్ ఖాసిం, సిఐటియు నాయకులు బాలనాగయ్యలు డిమాండ్ చేశారు. గత కొద్దిరోజులుగా అంగన్వాడీలు చేస్తున్నా అన్నా నిరసన కార్యక్రమం బుధవారం 16 రోజులకు చేరుకుంది పురవీధుల్లో 10 నినాదాలు చేసుకుంటూ స్థానిక ఎమ్మెల్యే కొందరు నాగార్జున రెడ్డి ఇంటి వద్ద నిరసన తెలియజేశారు. తమ వేతనం 11,500 నుండి 26,000 పెంచాలని, పిఎఫ్ ఈఎస్ఐ లతోపాటు ఇళ్ల స్థలాలు కూడా మంజూరు చేయాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తదితర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కొందరు నాగార్జున రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పిఏలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ సీనియర్ నాయకులు, నాయకురాలు వెంకటరత్నం, లక్ష్మీదేవి, తదితర అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# రామాలయం నిర్మాణ పనులు పరిశీలించిన కొండయ్య యాదవ్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వెంకటాయచెరువు గ్రామంలో సుమారు కోటి రూపాయలకు పైగా అంచనాతో గ్రామస్థులు దాతల సహకారంతో నిర్మిస్తున్న రామాలయం పనులను గ్రామానికి చెందిన గుంటూరులో స్థిరపడిన వ్యాపారవేత్త, సమాజ సేవకులు మూడికొండయ్య యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాతికట్టడం నిర్మాణం పూర్తిచేసి ఫీనిషింగ్ పనులు రంగులు వేయడం ఇతర పనులను పరిశీలించి పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా కొండయ్యయాదవ్ మాట్లాడుతూ దేవస్థానం నిర్మాణంలో అన్ని పనులు పూర్తిచేసుకుని ఫిబ్రవరి నెలలో విగ్రహప్రతిష్ట రామాలయం ప్రారంభించడానికి గ్రామస్థులు నిర్ణయించినట్లు రామాలయం ఆధ్యాత్మికంగా ఆదర్శంగా ఉండేవిధంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడి కొండయ్య యాదవ్ వెంట పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జొన్న, వేరుశనగ పంటను పరిశీలించిన అధికారులు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని కోనపల్లి గ్రామంలో సహాయ సంచాలకులు గిద్దలూరు వారి ఆధ్వర్యంలో వేరుశనగ పంట, జొన్న మొక్కజొన్న పైర్లను పరిశీలించడం జరిగినది. సహాయ సంచాలకులు గిద్దలూరు వారు డి.బాలాజీ నాయక్ మాట్లాడుతూ వేరుశనగ పంటలో ఇనుప దాతు లోపాన్ని గమనించడం జరిగినది. ఈ ఇనుప దాతు లోపాన్ని నివారించుటకు ఐదు గ్రాములు ఫెర్రస్ సల్ఫేట్, ఒక గ్రామ్ నిమ్మ ఉప్పు ఒక లీటరు నీటిలో కలిపి 40-45 రోజుల దిశలో పిచికారి చేయాలి ఈ విధంగా ఏడు రోజుల వ్యవధిలో మరోసారి పిచికారి చేయాలి. ఈ విధంగా ఒక ఎకరాకు ఒక కిలో ఫెర్రస్ సల్ఫేట్ గ్రా.200 నిమ్మ ఉప్పు అవసరం అవుతుంది. అదేవిధంగా రబీ పంటలు వేసిన రైతులు ఖచ్చితంగా పంట నమోదు చేయించుకోవాలి. పంట నమోదు కొరకు రైతు ఆధార్ 1బీ మొబైల్ తీసుకొని రైతు భరోసా కేంద్రం నందు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి మెర్సీ, సాంకేతిక వ్యవసాయాధికారి షేక్ బాషా, గ్రామ వ్యవసాయం సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో యంపిపి, నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు గ్రామానికి చెందిన వైసీపీ మండల నాయకులు బత్తుల శ్రీను మనుమడు పుట్టినరోజు వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జన్మదిన వేడుకల్లో మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పఠాన్ మహబూబ్ పలువురు నాయకులు పాల్గొని కేక్ కటింగ్ చేసి చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పొదిలి నగర పంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్.నూర్జహాన్ బేగం ఆధ్వర్యంలో మార్కాపురం శాసన సభ్యులు కే.పీ నాగార్జున రెడ్డి సోదరులు కే.పి కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 'కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి'



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశాభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రజల్లో తీసుకువెళ్ళి విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.వి.శివారెడ్డి, శక్తికేంద్రాల ఇంచార్జి యస్.శ్రీనివాస రావు బిజెపి శ్రేణులకు సూచించారు. బుధవారం స్థానిక శివాలయంలో బిజెపి కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య అధ్వర్యంలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం అధ్యక్షతన బిజెపి అభివృద్ధి శక్తికేంద్రాల నిర్వహణ బూతు కమిటీల నియామకం గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని వాటిని భాధ్యతగా బిజెపి శ్రేణులు సమన్వయంతో గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వివరించాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై నరేంద్రమోడీ స్టిక్కర్లు చూడాలని దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి ప్రపంచస్థాయిలో భారతదేశానికి గుర్తింపు తీసుకువచ్చిన బిజెపి నాయకత్వం గురించి ప్రజలకు వివరించాలని మండలస్థాయి బిజెపిని బలోపేతం చేసే రానున్న ఎన్నికల్లో గెలిపించడానికి కార్యకర్తలు, నాయకులు కృషీచేయాలని శక్తి బూత్ కమిటీల నియామకం పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పి.వి.శివారెడ్డి, యస్.శ్రీనివాసరావు, నాయకులు కె.వి.రమణయ్య, ఇండ్ల వెంకటసత్యం, టి.యల్.నారాయణ, రామకృష్ణ, చెన్నయ్య, పలువురు నియోజకవర్గ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ స్వామి ఇంటి వద్ద అంగన్వాడిలు నిరసన



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పునాయుడుపాలెంలోని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ఇంటి వద్ద బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. గత కొద్ది రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు తమ హక్కుల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలియజేస్తున్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామిని కలుసుకొని రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన తెలియజేస్తూ తమ న్యాయమైన హక్కుల సాధనలో ఎమ్మెల్యే డాక్టర్ స్వామి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అంగన్వాడీ కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ స్వామి ఇంటి వద్దకు చేరుకున్నారు. ఈ సమయంలో ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ఇంటిలో లేకపోవడంతో తమ హక్కులకు సంబంధించిన వినతి పత్రాన్ని గోడకు అతికించి వచ్చారు. ఆ సమయంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి ఇంటిదగ్గర అంగన్వాడి కార్యకర్తలు కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాము, శ్రీను, మస్తాన్, టంగుటూరు, జరుగుమల్లి, సింగరాయకొండ అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# వెబ్ ఛానల్ నిర్వాహకులు కిషోర్ కుమార్ తల్లి మృతి



పొదిలి, మేజర్‌న్యూస్: వెబ్ ఛానల్ అధినేత కిషోర్ కుమార్ తల్లి గౌడిపేరు రాజమణి (67) నిన్న రాత్రి 11:30 గంటలకు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో గుండెపోటుతో మృతి చెందారు. రాజమణి ఆర్‌యంపి వైద్యురాలిగా పలువురికి సుపరిచయస్తురాలు. బుధవారం వారి భౌతికకాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆమె అంత్యక్రియలకు సహకారం అందించిన మానవత సేవా సంస్థ సభ్యులు, చిన్ననాటి స్నేహితులు. కార్యక్రమంలో మానవత సంస్థ తరపున మువ్వల పార్థసారథి, కే.యల్లమందా రెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, సోమిసెట్టీ చిరంజీవి, షేక్ బాజీ కరీముల్ల, చిన్ననాటి స్నేహితుల తరపున షేక్ మహమ్మద్ రఫీ, రసూల్, యాసిన్, రోటి యస్థాన్, కేయెల్ నారాయణ, బండి అశోక్ తదితరులు పాల్గొని కిషోర్‌కు ధైర్యం చెప్పి భరోసాని కల్పించారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జి.చెన్నారెడ్డి, ముల్లా జాకీర్, ముల్లా హసన్ వలి, షేక్ ఫిరోజ్, డాక్టర్ ఇమాంసలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు:ఎస్ఐ

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని విశ్వనాథపురంలోని కాలేజీ రోడ్లో ట్రాఫిక్‌కు ఇలాంటి ఇబ్బంది జరగకుండా దుకాణాల ముందు అడ్డదిడ్డంగా నిలిపిన వాహనాలను, రోడ్లపై పెట్టిన దుకాణాల బోర్డులను సిబ్బందితో దగ్గరుండి తీయించిన ఎస్సై వెంకట సైదులు. మరో మారు వాహనాలు రోడ్డుకు ఇరువైపులా అడ్డదిడ్డంగా నిలిపినా, రోడ్లపై షాపుల బోర్డులు పెట్టినా కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

# ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేయాలి: వెంకటేశ్వరరావు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఇండియా కూటమి సభ్యుల సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని ఏపీసిసి సభ్యులు ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని నరేంద్ర మోడీ, అమిత్ షాలు ఖూనీ చేస్తున్నారని 146 మంది ఇండియా కూటమి ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణమన్నారు. బిజెపి ఎంపీల కుట్రలో భాగంగా అగంతకులను పార్లమెంటులోనికి పంపారని పార్లమెంట్లో అద్భుతం చేయాలని పన్నాగం పన్నారని,బిజెపి ప్రభుత్వం వల్ల పార్లమెంట్ సంఘటన జరిగిందని దోషులను వెంటనే శిక్షించాలని,వాటికి సమాధానం చెప్పాలని ఇండియా కూటమి కాంగ్రెస్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికార బిజెపి సమాధానం చెప్పలేక అప్రజాస్వామ్య పద్ధతిలో 146 మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేశారని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు పార్లమెంట్ చరిత్రలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని మోడీ, అమిత్ షాలు ఎన్నికల సమయంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇలాంటి సంఘటనలు సృష్టిస్తున్నారని ఓట్లు దండుకోవడం తప్ప చేసింది ఏమీ లేదని ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారన్నారు. మోడీ అమిత్ షాలు ఆర్ఎస్ఎస్ విధానాలు ఆరంభిస్తున్నారని ఇది దేశానికి ఎంత మాత్రం మంచిది కాదని కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరించారు.

# ఘనంగా శివ ముక్కోటి వేడుకలు



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని సంతనూతలపాడు శివాలయంలో బుధవారం శివ ముక్కోటి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎండోమెంట్ తదితరులు ఆద్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. పూజారి ఎస్.బుజ్జి బాబు శర్మ అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. తదుపరి శివపార్వతి స్వాములకు ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సీనియర్ జర్నలిస్ట్ శిఖాకొల్లి. శ్రీనివాసరావు దంపతులు పూజలో పాల్గొన్నారు. తదుపరి స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు. ఎండోమెంట్ ఈవో నారాయణరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



పొదిలి, మేజర్‌న్యూస్: చీమకుర్తి బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. పదవ తరగతిలో అన్ని సబ్జెక్టులతో తయారుచేసిన స్టడీ మెటీరియల్ 200 మంది విద్యార్థులకు ఎంఈఓ శ్రీనివాసరెడ్డి నవ్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని దాతృత్వం ప్రదర్శించిన బూచపల్లి చారిటబుల్ ట్రస్ట్ కానీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పఠాన్ కరిమున్ బీబీ, ఎన్‌వీఎస్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు బి.వి.రెడ్డి, ఓబుల్ రెడ్డి, శ్రీహరి శైలజ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒకసారి అవకాశం ఇస్తే.. ప్రజలు మెచ్చుకునేలా సేవచేస్తా :ఇంటూరి




కందుకూరు, మేజర్‌న్యూస్: ఒకసారి అవకాశం ఇస్తే కందుకూరు ప్రజలు మెచ్చుకునేలా సేవచేస్తానని కందుకూరు టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలోభాగంగా పట్టణంలోని 20వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై మినీమ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిపారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన వైసీపీ నేతలు మరోసారి మోసగించేందుకు మీ ముందుకు వస్తున్నారు అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను స్థానిక ఎమ్మెల్యే మహిధర్‌రెడ్డి పూర్తిగా మరిచిపోయారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బైపాస్ రోడ్డు నిర్మాణం, మున్సిపాలిటీకి జగన్ ప్రకటించిన అదనపు నిధులు ఎంతవరకు వచ్చాయో ప్రజలు ప్రశ్నించాలన్నారు. వ్యాపారుల్లో లేనిపోనిభయాలు సృష్టించి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు ఇస్తున్న భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన పార్టీల కూటమి ఘన విజయం సాధిస్తుంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కందుకూరు నియోజకవర్గంను తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు నజీర్, షాకీర్, జిలాని, బాజీ, మునీర్, జిబిరుల్లా, కరీముల్లా, నవీద్, రబ్బాని, అమీరుల్లా, వలేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గడపగడపకు రావద్దు

### - ఎంఆర్పిఎస్ నాయకులు నినాదాలు -




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని వెదుళ్ళ చెరువు రాళ్లపల్లి గ్రామస్తులు మా గ్రామానికి రావద్దని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నినాదం ఇవ్వడం జరిగింది. కనిగిరి శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ ఎందుకు రావద్దని ఎమ్మార్పీఎస్ నాయకులు జేపీ రాజు మాదిగ వివరణ ఇవ్వటం జరిగినది. ఆయన ఎమ్మెల్యే నుంచి కనిగిరి నియోజకవర్గంలో అనేక చోట్ల ఎస్సీ మాల మాదిగలపై దాడులు జరిగాయి. ఏది ఏమైనా ఎస్సీ, ఎస్టీ నాయకులు గతంలో జరిగిన ఎలక్షన్లకు బహుజన వాదాన్ని లేవనెత్తి బుర్ర మధుసూదన్ యాదవ్ 46 వేల ఓట్ల మెజార్టీతో భారీ మెజార్టీతో గెలిపించుకోవటం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల తప్పిదమా అని వారు అన్నారు. ఆయన గెలిచిన దగ్గర నుంచి బీసీలలో 156 కులాలు ఉంటే తన సామాజిక వర్గానికి అన్నదండలు ఉండటం ఇది సబాబు కాదని ఇకనైనా ఎస్సీ, ఎస్టీలు బీసీ మైనార్టీలు అప్రమత్తంగా ఉండి సరైన నాయకుడు ఎన్నుకోవాలని వారు అన్నారు.

## ఓటరు లిస్టుల జాబితా విడుదల, జనవరి 22కి పొడిగింపు

### - జనవరి 12 తేది వరకు పరిశీలన ఆర్డీవో



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఆర్డీఓ కార్యాలయం నందు విక్లీ రివ్యూ రివిజన్ మీటింగ్ ఒంగోలు ఆర్‌డిఓ విశ్వేశ్వరరావు గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా పది రాష్ట్రాలలో ఆన్ లైన్లో పెండింగ్ దరఖాస్తుల భారీగా ఉన్న కారణంగా వాటి పరిస్కారం కోసం పరిశీలన గడువును జనవరి 12 వరకు పొడిగించారు. అలానే ఓటరు లిస్టులు విడుదల చేసే తేదిని జనవరి 5 నుండి 22 తేదికి ఎన్నికల మర్చిందని ఆర్‌డిఓ తెలిపారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రెవిన్యూ డివిజన్ పరిధిలో చెక్ పోస్టులు త్వరలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలానే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదిక తయారు చేసి దానికి తగ్గ బందోబస్తు ఏర్పాటుకు సంబదించి జిల్లా పోలీస్ ఉన్నత అధికారులతో సమీక్షా చేస్తా మని తెలిపారు. ఒంగోలు నియోజకవర్గంలో నియోజకవర్గంలోని 259 పోలింగ్ స్టేషన్‌లలో అర్హత ఉన్న ప్రతి ఒక్క ఓటరు ఫారం 6,ద్వారా కొత్త ఓట్లు చేరే అవకాశం వినియోగించు కోవాలని కోరారు. ముందుగా తమకు రెండవ చోట ఓటు లేదనే ఓటరు డిక్లరేషన్ లెటర్ ఇవ్వాలని కోరారు. వీటి వివరాలకు సంబందించి పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాసిల్దార్ మురళి, అర్జున్ రెడ్డి,పొలిటికల్ పార్టీలు, వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్,రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి, కటారి సంజీవ్, టీడీపీ. స్వరూప్, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్,గుర్రం సత్యం, కాంగ్రెస్ రసూల్, సిపిఎం రమేష్, కట్టా శ్రీదేవి, బిఎల్‌ఓలు అధికరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ధర్నా



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంపీడిఓ కార్యలయం దగ్గర బుధవారం, ఆంద్రప్రదేశ్ ఐక్య ఉపాద్యాయు ఫెడరేషన్ ధర్నా నిర్వహించారు. ధర్నా ప్రధాన ఉద్దశం, ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, పిఆర్సి, డిఏ అరియర్స్ చెల్లించాలని, ఏపీజీఎల్, పిఎఫ్ లోన్లు క్లోజర్లు, సరెండర్ లీవ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మహా ధర్నాలో కంభం ప్రాంతీయ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ కార్యకర్తలు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని కంభం తహసీల్దార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మూడు మండలాల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘ జిల్లా కార్యదర్శి ఐ.వి.రామిరెడ్డి, కంభం మండల ప్రధాన కార్యదర్శి కె.సునీల్, వి.వెంకటేశ్వర్లు, ఐ.తిరుపతయ్య, లక్ష్మిరెడ్డి, డి.ఖాసీంవలి, మూడు మండలాల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎం ఇచ్చిన హామీకే దిక్కులేదు మరలా వైకాపాకు ఎందుకు ఓట్లు వేయాలి:నాగేశ్వరరావు



లింగసముద్రం, మేజర్ న్యూస్: లింగసముద్రం గ్రామంలో రెండవ రోజు బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మినీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. 99 శాతం హామీలు నెరవేర్చామని జగన్మోహన్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నాడు. అలా అయితే ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఎందుకు ఉన్నారో సమాధానం చెప్పాలనారు. వెనుకబడిన లింగసముద్రం మండలంలో అభివృద్ధి మొత్తం నిలిచిపోయింది. రాళ్లపాడు రిజర్వాయర్ నిర్వహణను గాలికి వదిలేశారు. న్యాయంగా మనకు దక్కాల్సిన సోమశిల నీళ్లను తెప్పించలేకపోయారు. రాళ్లపాడు ఎడమ కాలువ పనుల కోసం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి దిక్కులేదు. మరోసారి వైసీపీకి ఎందుకు ఓటు వేయాలో ప్రజలే ఆలోచించుకోవాలని నాగేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగయ్య, విశ్వనాధపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 'సోమసుందరం కంపెనీ' దాతృత్వం

### ఎలిమెంట్రీ స్కూల్‌కు బీరువా, నీళ్ళ మోటర్ బహుకరణ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: సోమసుందరం కంపెనీ వారు దాతృత్వాన్ని చాటారు. మండల పరిధిలోని నాగన్నపాలెం గ్రామం ఎలిమెంట్రీ స్కూల్‌కు బీరువా, నీళ్ళ మోటర్‌ను బహుకరించారు. బుధవారం కంపెనీ బృందం స్కూల్‌కి వెళ్లి స్కూల్ ఉపాధ్యాయ బృందానికి బీరువా, నీళ్ళ మోటర్‌ను అందజేశారు. సోమసుందరం కంపెనీ వారు దాతృత్వాన్ని గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. స్కూల్ ఉపాధ్యాయ బృందం కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజర్లు సురేంద్ర, విద్యాధరధన్‌రావు, రామాంజనేయులు, గ్రామ పొగాకు రైతులు రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యశ్వంత్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

ఒంగోలు, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పర్వదినాని పురస్కరించుకొని యశ్వంత్ మెమోరియల్ క్రికెట్ కప్ టోర్నమెంట్ నెల్లూరు బస్టాండ్‌లోని డిఆర్ ఆర్‌యం హైస్కూల్ గ్రౌండ్‌లో వారం రోజులు పాటు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వ్యాపారవేత్త మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినంగా సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కాకుమాను సునిల్, కొప్పోర్ల విజయ్, సినీ నటుడు దన్నారపు మస్తాన్ రావు, స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్, ఏజే సొల్యూషన్ ప్రియా, మండవ లావణ్య, కోచూరి శ్రీదేవి, సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ భాష ,ఎస్ వి షాపింగ్ మాల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మారెళ్ళ వెంకటేశ్వర్లు కాశీరత్తమ్మ సేవా ట్రస్ట్ ఆర్థిక సహకారంతో 50మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. స్పోర్ట్స్ కమిటీ నిర్వాహకులు మండవ మురళీకృష్ణ, మారెళ్ళ సుబ్బారావులను ఘనంగా సత్కరించారు.

## అంగన్వాడి సమ్మెకు మద్దతు తెలిపి టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి సిబ్బంది సమ్మెకు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను జగన్ విస్మరించారని తెలంగాణలో కంటే ఒక్క రూపాయి అయినా అదనంగా ఇస్తామని చెప్పి, అంగన్వాడి సిబ్బంది చేత ఓట్లు వేయించుకొని మోసం చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది అని విమర్శించారు. అంగన్వాడీ కేంద్రాలకు బిల్లులు సకాలంలో విడుదల చేయకపోతే విధులు ఎలా నిర్వహిస్తారు ? రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి తగిన గుణపాఠంచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల బిక్షాటన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత పద్నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు బుధవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో బిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది సీఐటియు అధ్వర్యంలో ర్యాలీ చేపట్టి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం తమకు వెంటనే వేతనాలు పెంచాలని గ్రాడ్యుటీ ఇవ్వాలని ప్రభుత్వం మొద్దునిద్ర విడనాడి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అనంతరం పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలలో బిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో పలువర్గాలు అంగన్వాడీల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: సముద్రంలో మునుగుతూ ప్రమాదానికి గురై గల్లంతైన యువకుని మృతదేహం కొత్తపట్నం బీచ్‌కి ఒక కిలోమీటర్ దూరంలో లభ్యమయిందని కొత్తపట్నం ఎస్ఐ సాంబశివరావు తెలిపారు. వివరాల్లోకి వెళితే పామూరు మండలం ముచ్చువాడ గ్రామానికి చెందిన పల్లి ప్రవీణ్ అనే యువకుడు ఆటోలో బాడుగకు ఒక కుటుంబాన్ని మంగళవారం కొత్తపట్నం బీచ్‌కు తీసుకురావడం జరిగింది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో సముద్రంలో మునుగుతూ అలల ఉధృతి ఎక్కువగా ఉండడంతో సముద్రంలో గల్లంతయ్యాడు. స్థానికులు, మెరైన్ పోలీసులు సాహసించి ఇద్దరిని మాత్రమే సురక్షితంగా ఒడ్డుకు చేర్చడం జరిగింది. గల్లంతైన యువకుడు ప్రవీణ్ మృతదేహం బుధవారం ఉదయం కొత్తపట్నం సముద్రతీరాని నుండి కిలోమీటర్ల అవతల లభ్యం అయింది. బంధువులు రాత్రి నుండి సముద్రం ఒడ్డున ఉంటూ వెతుకుతూనే ఉన్నారు. మృతదేహం దొరికిన వెంటనే సమాచారాన్ని పోలీసులు తెలియ పరచడంతో కొత్తపట్నం ఎస్సై సాంబశివరావు తమ సిబ్బందినీ అప్రమత్తం చేసి సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాంబశివరావు తెలిపారు.

# ప్రాజెక్టుల పురోగతికి చర్యలు తీసుకుంటాం

## ఎస్టిమేట్స్ కమిటీ సభ్యులు, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి







ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా పార్లమెంటరీ ఎస్టిమేట్స్ కమిటీ సభ్యులు, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సదరు కమిటీ సభ్యులతో కలసి బుధవారం తిరుపతిలో తాజ్ హోటల్‌లో మొదటగా పర్యాటక మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచుత్వ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. 'తీర్ధయాత్రల నవీకరణ, ఆధ్యాత్మిక కృషి' పై ప్రస్తుత పధకాల పనితీరుపై అనధికార చర్చలు జరిపి సదరు రెండు అంశాలను అభివృద్ధికి కావలసిన సదుపాయాలు కల్పనకు, నిధులు మంజూరుకు కేంద్ర మంత్రిత్వ శాఖకు శిఫార్సు చేస్తామని మాగుంట శ్రీనివాసులురెడ్డి, కమిటీ సభ్యులు తెలియజేశారు. తదుపరి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశమై భారత వ్యవసాయ పరిశోధన కౌన్సిల్, తిరుపతి కృషి విజ్ఞాన్ కేంద్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచుత్వ అధికారులతో జరిగిన రెండవ సమీక్షా సమావేశంలో పాల్గొని 'భారత వ్యవసాయ పరిశోధన కౌన్సిల్' (ఇకార్) 'కేంద్ర వ్యవసాయ విశ్వ విద్యాలయల' పనితీరుపై చర్చలు జరిపి సదరు రెంటి అభివృద్ధికి కూడా కావలసిన సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరుకు సదరు కేంద్ర మంత్రిత్వ శాఖలకు శిఫార్సు చేస్తామని మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కమిటీ సభ్యులు తెలియజేశారు.

# జాతీయస్థాయిలో ఉత్తమ బిజినెస్ మెన్ అవార్డు అందుకున్న శిద్దా సుధీర్‌కుమార్



ఒంగోలు, మేజర్ న్యూస్: బెంగుళూరు నేషనల్ కన్వెన్షన్ నాట్ కాన్ 2023 జూనియర్ చాంబర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హోటల్ హిల్టన్ జరిగిన వేడుకలలో కర్ణాటక లేబర్ మినిస్టర్ సంతోష్‌జి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టూ బిజినెస్ ఇండస్ట్రియల్ ప్రొఫెషనల్ అవార్డ్ వేడుకలలో జూనియర్ ఛాంబర్ ఇండియా జాతీయ ప్రెసిడెంట్ జె.ఎఫ్.ఎస్. కార్తికేయ చేతులమీదుగా శిద్దా సుధీర్ కుమార్ ఉత్తమ బిజినెస్ మెన్ అవార్డ్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా జె.సి.ఐ ప్రతినిధులు మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తగా ఉత్తమ విజయాలు సాధించి, సేవా రంగాలలో విశేష సేవలు అందించిన, ఎంతో మందికి ఉపాధి కల్పించి పారిశ్రామిక రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన శిద్దా సుధీర్ కుమార్‌కు జాతీయస్థాయి ఔట్ స్టాండింగ్ బిజినెస్ మెన్ అవార్డ్ అందచేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం శిద్దా సుధీర్ కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఔట్ స్టాండింగ్ బిజినెస్ ఎంటర్‌ప్రెన్యూర్ పురస్కారాన్ని అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. జె.సి.ఐ అమలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతను అందించేందుకు తప్పక కృషి చేస్తానని టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ తెలిపారు. అనంతరం జె.సి.ఐ ప్రతినిధులు శిద్దా సుధీర్ కుమార్‌కు శాలువాతో సత్కరించి మెమోంటో అందచేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ నేషనల్ ప్రెసిడెంట్ జె.ఎఫ్.ఎస్ కార్తికేయన్, ఐ.ఎమ్.ఎమ్ పాస్ట్ ప్రెసిడెంట్ జె.ఎఫ్.ఎస్.అంషూ షరాఫ్,ఎస్.ఎమ్.ఏ.నేషనల్ అడ్వైజర్ జె.ఎఫ్.ఎస్ రాఖీ జైన్, పాస్ట్ నేషనల్ చైర్మన్ జె.ఎఫ్.ఎస్.సంజయ్ మన్కడ్, ఎస్.ఎమ్.ఏ.నేషనల్ చైర్మన్ జె.ఎఫ్.జి.ప్రమోద్ కుమార్, ఎస్.ఎం.ఏ నేషనల్ వైస్ చైర్మన్ ఏరియా-ఏ .జె.ఎఫ్. ఎస్ amboo, ఒంగోలు పాస్ట్ నేషనల్ ప్రెసిడెంట్ నైనాల రామకృష్ణ జె.సి.ఐ. స్థాయి, సౌత్ ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు.





# 'సూర్య' నూతన క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

ఆవిష్కరణలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, కలెక్టర్ దినేష్ కుమార్, దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేటి దినపత్రిక సూర్య - 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ బుధవారం జరిగింది. జిల్లా బ్రాంచ్ మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మదమంచి శ్రీధర్‌ల ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌లు వారి కార్యాలయాల్లో ఆవిష్కరించా రు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ప్రజా మన్ననలు అందుకుంటున్న సూర్య, కొత్త ఏడాదిలో కూడా ఇదే ఒరవడితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు వేసుపోగు కోటయ్య, కె.సురేష్, వెంకటేశ్వర్లరెడ్డి తదితరులు ఉన్నారు.



తిరుపతిలో ఎస్టిమేట్స్ కమిటీ మీటింగ్ సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ సంజయ్ జైశ్వాల్, కమిటీ సభ్యులు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర కమిటీ సభ్యులు.

# ప్రభుత్వం దిగి రావాల్సిందే

### బాలినేని ఇంటిని ముట్టడించిన అంగన్‌వాడీలు

### మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదని హెచ్చరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ దిగి రావాల్సిందే, అప్పటి వరకు అంగన్‌వాడీల ఉద్యమం ఆగదని ఏపీ అంగన్వాడి వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సుబ్బరామ్మ హెచ్చరించారు. బుధవారం ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఇంటిని ముట్టడించారు. ముందుగా స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్స్ రాష్ట్రవ్యాప్తంగా 16వ రోజు నిరవధిక సమ్మె కొనసాగింపుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సుబ్బరామ్మ మాట్లాడుతూ గత 16 రోజుల నుండి అంగన్వాడి వర్కర్స్ మహిళలు రోడ్ల మీదకు వచ్చి ఆకలి మంటలు తోటి వేతనాలు పెంచాలని, నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఐదు దఫాలుగా చర్చలు జరిపి, అంగన్వాడీని వర్కర్స్ అవమానపరిచే, కించపరిచే పద్ధతిలో చర్చలు సఫలం చేస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్చిల్లో సఫలం చేసి బయటకి అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాం, 10 డిమాండ్ పరిష్కరించావు అన్ని పరిష్కారం చేసేవని కాకమ్మ కథలు చెబుతూ అంగన్వాడి వర్కర్స్ మహిళని మోసం చేసే పద్ధతిలో మంత్రివర్గం చర్చలు జరుపుతున్నారు. ఈ విధానాన్ని మార్చుకోవాలని హెచ్చరించారు.





ఈరోజు ఈ చిత్రపటానికి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే సుబ్బరమ్మ పూలమాల వేసి నివాళు లర్పించారు. ధర్నా అనంతరం కలెక్టరేట్, అంబేద్కర్ విగ్రహం, చర్చి సెంటర్, మున్సిపల్ కార్యాలయం, శివాలయం, గ్రంధాలయం, కోర్ట్ సెంటర్ మీదుగా అంగన్వాడి వర్కర్స్ ర్యాలీ ప్రదర్శనతో ఒంగోలు మాజీ మంత్రులు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసానికి ,ర్యాలీ- ప్రదర్శనగా వెళ్లి అక్కడ నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. అక్కడికి చేరుకున్న అంగన్వాడి కార్యకర్తలు న్యాయమైన డిమాండ్లు ముఖ్యమంత్రులు దృష్టికి తీసుకెళ్లాలని నినాదాలు తెలిపారు. తర్వాత బాలినేని శ్రీనివాసరెడ్డి పి.ఎ కృష్ణారెడ్డి వినతి పత్రం ఇచ్చి, శ్రీనివాసరెడ్డి శాసనసభ్యులు ఫోన్లో సమాచారం చెప్పి మా డిమాండ్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని యూనియన్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి తంగిరాల, మహేష్ నగర నగర ఉపాధ్యక్షులు దామా శ్రీనివాసులు, జి.రమేష్, యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, యూనియన్ నాయకులు కెవి సుబ్బమ్మ, పి. ప్రశాంతి, సిహెచ్ జ్యోతి, కే. శ్రీదేవి, సంధ్యారాణి, నిర్మల పద్మ, కె.శ్రీ జయ శ్రీ నాగేంద్రం, కృష్ణవేణి మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతా

### 38వ డివిజన్‌లో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన

### 'బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ' పత్రాలు పంపిణీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మీ అభివృద్ధి నా బాధ్యత, నా గెలుపు మీరు బాధ్యతగా తీసుకోండి అంటూ మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ నగర ప్రజలకు సూచించారు. జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలు నగరంలోని 38వ డివిజన్‌లో నిర్వహించారు. దామచర్ల జనార్ధన్ ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మంత్రి శ్రీనివాసరావు, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, కొఠారి నాగేశ్వరావు, డివిజన్ అధ్యక్షులు పగిడి రాములు, జనసేన కార్పొరేటర్ ములగా రమేష్, కమ్మ వెంకటేశ్వర్లు, బండారు మదన్, పసుపు లేటి సునీతా పగిడి సాంబశివరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలో ఎం.పి.యు.పి స్కూల్‌కు సమీపంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కనిగిరి వారి సహకారంతో జాతిపిత మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహ విష్కరణ జరిగినది కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు, నాగిరెడ్డిపల్లి పంచాయతీ సర్పంచ్ సైకం వెంకట స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ పాణ్యం మురళి, ఎంపీపీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సైకం శ్రీనివాసులు రెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు, వైసీపీ నాయకులు పిల్లి కృష్ణారెడ్డి, సైకం రామిరెడ్డి, మాల కొండారెడ్డి, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ డి.యోహాన్ పాల్గొని ఆవిష్కరించారు.

## డిమాండ్ నోట్టీసు జిల్లా అధికారికి అందిస్తున్న ఆర్టీసీ రాష్ట్ర కార్యదర్శి

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు డిమాండ్‌లను పాంప్లెట్స్ రూపములో పంపిణీ లో భాగంగా బాపట్ల డి పి టి ఓ ఆఫీసు నందు రాష్ట్ర కార్యదర్శి వి పూర్ణ చంద్రరావు చేతుల మీదుగా పాంప్లెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారి డిమాండ్స్.రావాల్సిన నగదు బకాయిలు, పెండింగ్ లో వున్న మెడికల్ బిల్లుల , దీర్ఘకాలికంగా పెండింగ్ లో వున్న అప్పీళ్ళ ,మహిళా ఉద్యోగుల సమస్యలు గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి తులసి శ్రీనివాస్, జిల్లా ప్రెసిడెంట్ రామ్మోహన్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యు.టి.ఎఫ్ పోరుబాట

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో యు.టి.ఎఫ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని ఉపాధ్యాయులు ధర్నా చేశారు. పి.ఆర్.సి. అరియర్స్ ఇవ్వవలసిన డి.ఎ.లు, పి.ఎఫ్ క్లోజర్స్, పి.ఎఫ్.లోన్స్, ఎ.పి.గా ఎల్.ఐ లోన్స్, క్లోజర్స్ కోరారు. డివిజన్, కేంద్రం దర్శిలోని మండల పరిషత్ ప్రాం గణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు డి.వెంకటరెడ్డి, టీ.రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ జి.కోటేశ్వరరావు, దర్శి అధ్యక్షులు మీనిగ శ్రీను, దర్శి ట్రెజరర్ కొండవీటి రామారావు, దొనకొండ ప్రధాన కార్యదర్శి ఈర్ల రోశయ్య, ముండ్లమూరు మాజీ అధ్యక్షులు ఎస్.తిరుపతి రెడ్డి, కురిచేడు మండల కార్యద ర్శులు బి.మాణికుమార్, యం.వెంకటేశ్వరావు నాయ కులు, దర్శి సీనియర్ నాయకులు కోటిరెడ్డి, యల్లమం దరెడ్డి, నాగేశ్వరావు, భాస్కరరెడ్డి, కె.విజయభాస్కర్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

కొత్త పట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని గాదెపాలెం గ్రామంలో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ వారి పకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిని ఆధ్వర్యంలో మెంటార్ గుత్తి కొండ ఝాన్సీ లక్ష్మి పొలం నందు వేసిన ప్రకృతి వ్యవసాయ ప్రయోగాత్మక మోడల్ ప్లాట్‌నీ వేయడం జరిగింది. ఇందులో 5 రకాల పంటలను ఒక మోడల్‌గా పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో శనగ, పొద్దు తిరుగుడు, అలసంద, గోరు చిక్కుడు, ధనియాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం తో పాటు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయా న్నిచ్చే ప్రకృతి వ్యవసాయం ఇప్పుడు అందరికీ ఆమోదయోగ్యమైంది. ప్రకృతి వ్యవసాయము గాదెపాలెం లాంటి సాగు నీరు తక్కువ లభ్యమయ్యే భూముల్లో ప్రకృ తి వ్యవసాయ పద్ధతులతో రైతులు పంట సాగు చేయడం. ఇందుకు కృషి చేస్తున్న రైతు సాధికార సంస్థ చర్యలు స్ఫూర్తిదాయకమన్నారు. అదే విధంగా ఏ టి.యం మోడల్ నీ పరిశీలించడం జరిగింది. ఏ.టి .యం మోడల్ లో ఆకు కూరలు , కూరగాయలు లో పొందిన ఆదాయంనీ సాగు చేస్తున్న రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది.

# అమ్మబోతే అడవి- కొనబోతే కొరివి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దేశంలో వ్యవసాయ రంగం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.కానీ నేటి రైతన్న పరిస్థితి అమ్మబోతే అడవి,కొనబోతే కొరివి లాగా ఉందని రైతులు ఆవేద న వ్యక్తపరుస్తున్నారు. ఆరుగాలం పండించిన పంట,చేతికి అంది వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో అనేక ఇబ్బందులతో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.ఖరీఫ్ ప్రారంభం నాటి నుండి విత్తనాల కొనుగోలు,ఎరువుల కొనుగోలు, పురుగుమందుల కొనుగోలు అత్యంత ప్రియంగా మారాయి.కానీ ప్రస్తుత పరిస్థితి నేల వాలిన వరిపైరు,నీట మునిగిన వరి కంకులు,ఆరి ఆరకుండా వేసిన ఓదెలు,ఓదెలతో కూడుకున్న వరికుప్పలు.వరి కోత యంత్రాలతో కోత కోసిన వరి ధాన్యం రోడ్ల వెంట కుప్పలుగా పోసిన,కొనేనాథుడే కరువయ్యారని రైతులు వాపోతున్నారు.రోడ్డుమీద గుట్టలు పోసి వారాలు గడుస్తున్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తాళాలు తీయకపోవడం,ప్రభుత్వ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ముఖాన్ని చాటు వేస్తున్నారు. ఎకరాకు రూ 20వేలు కవులు చెల్లించి,మరో రూ 30 వేలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తే నేటి పరిస్థితి భిన్నంగా ఉందని రైతులు గగ్గోలు చేస్తున్నారు.అధికార పార్టీ నాయకులు, మంత్రులు,ప్రతిపక్ష పార్టీల నాయకులు క్యూ కట్టి నీట మునిగిన వరి పొలాలను కళ్ళారా చూసి వెళ్లారు.కానీ నేటి వరకు నష్టపరిహారం అందకపోవటం,



ప్రస్తుత ఖర్చులు తడిసి మోపెడవడం రైతన్నల పరిస్థితి దయనేయంగా మారిందని వారు తెలిపారు.ప్రభుత్వం తెలిపిన మద్దతు ప్రకారం బయటి వ్యాపారస్తులు కొనకపోవడంతో 75 కిలోల బస్తా ధాన్యం రూ 17 వందలకు కూడా కొనకపోవడం దారుణమని వారు వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరచి, దళారీల కబంధ హస్తాల నుండి రైతులను కాపాడాలని వారు వేడుకుంటు న్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

కనిగిరి, మేజర్‌న్యూస్: అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కారం కోసం చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా కనిగిరి, వెలిగండ్ల ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించారు. ఎమ్మెల్యే కార్యాలయం(నివాసం) ఎదుట నిరసన తెలియజేస్తూ నినాదాలు చేశారు. సిఐటియు నాయకులు పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సిఐటియు నాయకులు ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.16 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అంగన్వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన కోరికలు తీర్చేందుకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోకపోవడం ఏమిటని, తాము పనిచేసే కేంద్రాలను ఇతరులకు అప్పగించడం ఏమిటని ప్రశ్నించారు. తమ సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆగదని తెలిపారు.



సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పీసీ కేశవరావు, జిల్లా నాయకులు ఆర్.మాల కొండయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్.సుజాత, సీత, రజిని, భాగ్యలక్ష్మి, సౌందర్య, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఎద్దుల పోటీలు



బాపట్ల, మేజర్‌న్యూస్: నరసాయపాలెం గ్రామంలో మంగళవారం రాష్ట్రస్థాయి ఎద్దుల పోటీలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆర్మీ విజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం కమిటీ సభ్యులు వారిని సన్మానించి సత్కరించారు అనంతరం ఆర్మీ విజయ్ పోటీలో పాల్గొన్న వారికి ప్రైజ్ మనీని కమిటీ వారికి అందించారు ఈ సందర్భంగా ఆర్మీ విజయ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఎద్దుల పోటీలు ఈ గ్రామంలో నిర్వహించడం ఎంతో సంతోషకరమని ఈ పోటీలలో పాల్గొని మొదటి బహుమతి చెన్నకేశవరెడ్డి, రెండో బహుమతి పూర్ణ చంద్రరావు, మూడో బహుమతి చంద్రయ్య, నాలుగో బహుమతి శ్రీలత రెడ్డి సొంతం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి ప్రైజ్ మనీ కింద చల్లా దిన్ రాజ్ 20116 లు , రెండో బహుమతి కింద ఆర్మీ విజయ్ 15 116 లు, మూడవ బహుమతి కింద 10116 అందించటం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవిని కృష్ణ మూర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్, దాసి బాబు రావు నరసాయపాలెం సర్పంచ్ , వీరయ్య, శరత్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు

## వైభవోపేతంగా దుర్గామాత నగరోత్సవం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని ఎస్ ఎన్ పి అగ్రహారం విన్నకోట వారి వీధిలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న దుర్గ భవాని మాత ఆలయం జ్ఞానపీఠ భక్త సమాజం వారి ఆధ్వర్యంలో దుర్గామాత నగరోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కనక తప్పట్లు మేళ తాళాలు సన్నాయి వాయిద్యాలతో హంస వాహనంపై పట్టణంలోని పురవీధులలో ఊరేగించారు అమ్మవారికి పసుపు కుంకుమ గాజుల అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు పసుపు అవతారంలో హరిద్రాదేవి అమ్మవారిని చేసి భక్తులకు ప్రత్యేక దర్శనం కలిగించారు కార్యక్రమం తిలకించటానికి వచ్చిన భక్తులందరికీ ముత్తైదువులకి పసుపు కుంకుమ గాజులతో కలిపిన వస్తువులు ముత్తైదువులకి అందించడం జరిగింది తెనాలి బృందం వారిచే నిర్వహించబడిన నృత్యాలు, నరకాసుర శివుడు



ఆంజనేయుడు సాయి నాథుడు అవతారాలతో భక్తులకి ఎంతో కన్నులు విందుకరమైన నృత్య ప్రదర్శనలతో భక్తి గీతాలతో ప్రజలను ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరము లాగే ఈ సంవత్సరం కూడా ప్రత్యేకమైన కాళికాదేవి అవతారంలో ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారు తమ బృందం ఆధ్వర్యంలో అమ్మవారికి 35.సంవత్సరాలుగా విశేషంగా పూజలు నిర్వహిస్తున్నట్లు భక్త సమాజం సభ్యులు తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు.

## సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలి: వైసీపీ ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి

బల్లికురవ, మేజర్‌న్యూస్: వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు సకాలంలో అందించి లబ్ధి చేకూరేలా ప్రత్యేక చొరవ చూపాలని అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి మండల స్థాయి అధికారులకు సూచించారు. అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించిన హనిమిరెడ్డి తొలిసారిగా బుధవారం బల్లికురవ మండల కేంద్రం ఎంపిడిఓ కార్యాలయంలోకి వచ్చిన ఆయనకు నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. బల్లికురవ నాలుగు కూడలిలో భారీ ర్యాలీలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తదుపరి మండలంలోని గ్రామాలు వారిగా నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు సీనియర్ నాయకులు గుర్రం రంగారావు, ఏల్చూరి రవీంద్ర, శంకర్ రెడ్డి, అంజనీ ప్రసాద్ రెడ్డి, బడుగు శ్రీలక్ష్మి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం సచివాలయ పరిధిలో ఈనెల 26వ తేదీ నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు అయితే ఈ మండలంలో ఎంపీడీవో కే జలజాశ్మి నేతృత్వంలో జగనన్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేపట్టింది గ్రామాల పరిధిలో ఉన్న సచివాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో ఈనెల 26వ తేదీ నుంచి ఆ గ్రామ సచివాలయ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చైర్మన్ ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అయితే 26వ తేదీన ఈ గ్రామంలో నిర్వహించిన కోకో షటిల్ క్రికెట్ కబాడీ బాడ్ బాల్ లాంటి ఆటలు నిర్వహించారు.



అయితే ఈ ఆటల పోటీల్లో గెలుపొం దిన విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకు ఎంపీడీవో కే.జలాజాస్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయితే ఆటలాడిన క్రీడాకాలకు విజయాలు సాధించడంతో వారికి బహుమతులు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ యాటగిరి నాగరాజ్యం, నోడల్ అధికారి ఎం.అంజనీ దేవి, కేజీబీవీపీ ఉపాధ్యాయులు హెప్సిబా తదితరులు పాల్గొన్నారు.

**వావిలేటి పాడులో ...**

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో సర్పంచ్లు, ఎంపీటీసీలు ఆధ్వర్యంలో బుధవారం రెండవ రోజున ఖోఖో, కబాడీ ఆటలు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి జే.బ్రహ్మయ్య ఆ గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అయినా కూడా రెండవ రోజు కూడా తగ్గేదిలే అనే మాదిరిగా ఈ ఆటలు ఆడెందుకు క్రీడాకారులు ముందుకు రావడంతో క్రీడ ప్రాంతమంతా సందడే సందడిగా మారింది దీనికి సహకరించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య ప్రత్యేకంగా గ్రామస్తులు అభినందించారు.